


RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక



## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326



రంగారెడ్డి | సంపుటి : 3 | సంచిక : 216 | పేజీలు : 12 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | ఆదివారం 14 డిసెంబర్ 2025 | వెల : 4/-


# తెలంగాణలో నేడు మలిదశ పంచాయతీ పోరు




- ఏర్పాట్లు కట్టుదిట్టం..
- రాష్ట్ర వ్యాప్తంగా 3,911 గ్రామాల్లో రెండోదశ పంచాయతీ ఎన్నికలు
- 13,128 సర్పంచ్ అభ్యర్థులు బరిలో ఉండగా..
- 29,903 వార్డులకు 78,158 వార్డు సభ్యులు బరిలో
- నేడు ఉదయం 6 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్
- వెంటనే మధ్యాహ్నం 2 గంటల నుంచి కౌంటింగ్ జరిగి ఫలితాలు
- ఎన్నికల నిర్వహణ కోసం సిబ్బందికి ఎన్నికల సామాగ్రిని పంపించినట్లు సమాచారం

హైదరాబాద్

తెలంగాణ రాష్ట్రంలో ఇప్పుడు ఎక్కడ చూసినా పంచాయతీ ఎన్నికల గురించే మాట్లాడుకుంటున్నారు. గెలుపు కోసం పార్టీ అభ్యర్థులు తమ ప్రయత్నాలు గట్టిగానే చేస్తున్నారు. ఆదివారం రాష్ట్ర వ్యాప్తంగా 3,911 గ్రామాల్లో రెండోదశ పంచాయతీ ఎన్నికలు జరగనున్నాయి. 13,128 సర్పంచ్ అభ్యర్థులు బరిలో ఉండగా.. 29,903 వార్డులకు 78,158 వార్డు సభ్యులు బరిలో నిలిచారు. నేడు ఉదయం 6 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్ జరగనుంది. అదే రోజు మధ్యాహ్నం 2 గంటల నుంచి కౌంటింగ్ జరిగి ఫలితాలు రానున్నాయి. ఎన్నికల నిర్వహణ కోసం శనివారం సిబ్బందికి ఎన్నికల సామాగ్రిని పంపించినట్లు సమాచారం. ఇదిలా ఉంటే.. తొలిదశ పోరులో కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థులు మెజార్టీ స్థాయిలో గెలిచారు. ఆ తర్వాత స్థానంలో బీఆర్ఎస్ బలపర్చిన అభ్యర్థులు గెలిచారు. రెండో విడత ఎన్నికల సందరరేగా గ్రామాల్లో ఉన్న అభ్యర్థులు గెలుపే - మిగతా3లో



### పిల్లల పాలిట పాయిజన్ 2047గా

## మారిన రేవంత్ రెడ్డి

- పేద పిల్లల మీద ముఖ్యమంత్రి పగబట్టాడు
- రెండేండ్లలో 116 మంది పిల్లలను పొట్టన పెట్టుకున్నాడు
- ఇంతమంది విద్యార్థులు చనిపోతున్నా రేవంత్ రెడ్డికి కనీసం చీమకుట్టినట్లయినా లేదు
- విద్యాశాఖ మంత్రిగా, ముఖ్యమంత్రిగా రేవంత్ అట్టర్ ఫ్లాప్ అయ్యాడు

హైదరాబాద్

రేవంత్ రెడ్డి పిల్లల పాలిట 'పాయిజన్ 2047'గా మారాడని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. పేద పిల్లల మీద ముఖ్యమంత్రి పగబట్టాడు. రెండేండ్లలో 116 మంది పిల్లలను పొట్టన పెట్టుకున్నాడని చెప్పారు. ఇంతమంది విద్యార్థులు చనిపోతున్నా రేవంత్ రెడ్డికి కనీసం చీమకుట్టినట్లయినా లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. నీ రెండేండ్ల పాలనలో స్కూలు విద్యార్థులకు కనీసం - మిగతా3లో

## 2, 3 విడతల్లో ఏం చేద్దాం?




- పల్లెల్లో గెలుపు కోసం ప్రధానపార్టీల వ్యూహరచన
- రాబోయే ఎన్నికలకు ఈ గెలుపే కొండంత బలం
- అనుకూల, ప్రతికూల ఫలాలపై చర్చలు చేస్తున్న పార్టీలు

హైదరాబాద్

మొదటి విడత పల్లె పోరు ఫలితాలను మూడు ప్రధాన పార్టీలు విశ్లేషించుకున్నాయి. మెరుగైన ఫలితాలను అందు కోవడానికి నూతన వ్యూహాలకు మరింత పదునుపెడుతున్నాయి. ఈ నెల 11వ తేదీన జరిగిన మొదటి విడతలో సర్పంచి స్థానాలు కైవసం చేసుకున్న తీరును చూసి తమ మద్దతుదారులను గెలిపించుకోవడంపై ద ృష్టి పెడుతున్నారు. ఫలితాలను బేరీజు వేసుకుంటున్న కాంగ్రెస్ : అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఇప్పటి వరకు లభించిన స్థానాల పరంగా కొంతమేరకు మాత్రమే సంత ృప్తిగా ఉంది. ఎమ్మెల్యేలు, ఆ పార్టీ నియోజకవర్గాల ఇన్‌ఛార్జ్‌లు తమ పార్టీలకు వచ్చిన మద్దతుకు అనుకూల, వ్యతిరేక ఫలాలను బేరీజు వేసుకుంటున్నారు. తొలి విడత ఎన్నికల్లో ప్రత్యర్థి పార్టీలకు చెందినవారి గెలుపునకు - మిగతా3లో



### శివరాజ్ సింగ్ చౌహాన్‌కు

## పొంచి ఉన్న ముప్పు

- ఇంటెలిజెన్స్ హెచ్చరికలతో భద్రత పెంపు
- పాకిస్థాన్ గూఢచార సంస్థ ఐఎస్ఐ నుంచి ముప్పు
- సమాచారాన్ని ఐఎస్ఐ సేకరిస్తున్నట్లు తాము గుర్తించామని పేర్కొంటూ మధ్యప్రదేశ్ డీజీపీకి కేంద్ర హోంశాఖ ఒక లేఖ



## అతడి మాటలు ఎవరూ నమ్మొద్దు

- జనవరి 6న డీకే శివకుమార్ సీఎం అవుతారన్న ఎమ్మెల్యే ఇక్బాల్ హుస్సేన్
- సొంత ఎమ్మెల్యే వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్
- ఇక్బాల్ పై చర్యలు తీసుకోవాలని వ్యాఖ్య
- పార్టీలో గ్రూపులు లేవని, తన తరఫున ఎవరూ మాట్లాడవద్దని డీకే స్పష్టీకరణః
- నాయకత్వ మార్పుపై అధిషా'నం నిర్ణయానికే కట్టుబడి ఉంటానన్న సీఎం సిద్ధరామయ్య



## ఢిల్లీలో 'తీవ్ర'స్థాయికి వాయు కాలుష్యం

- 'గ్రాప్-3' నిబంధనలు అమలు..
- కాలుష్య కోరల్లో దేశ రాజధాని
- 400 దాటిన వాయు నాణ్యత సూచీ (ఏక్యూఐ)
- 'గ్రాప్' మూడో దశ ఆంక్షలను అమలు చేసిన ప్రభుత్వం
- ఇతర రాష్ట్రాల బీఎస్-4 డీజిల్ వాహనాలపై నిషేధం

# అభివృద్ధి వైపు మావోయిస్టు ప్రాంతాలు



**రాయ్ పూర్ :** రాజ్యాంగపై, ప్రభుత్వాలపై విశ్వాసం లేక.. దశాబ్దాలుగా నక్సలైట్లు, మావోయిస్టుల పేరుతో ప్రత్యామ్నాయ ఉద్యమాలు నడిపారు. అయితే మొదట్లో ఉద్యమ సిద్ధాంతాలు బాగానే ఉన్నాయి. ప్రజలు మద్దతు ఇచ్చారు. కానీ క్రమంగా ఉద్యమ సిద్ధాంతం దారితప్పింది. దీంతో ప్రజలు దూరమవుతూ వచ్చారు. ప్రస్తుతం సంఘ విద్రోహ శక్తులుగా మారారు. దీంతో కేంద్రం ఆపరేషన్ కగార్ పేరుతో మావోయిస్టుల ఏరివేత చేపట్టింది. చాలా మంది ఎన్‌కౌంటర్‌లో హతమవ్వగా, వందల మంది లొంగిపోయి జనజీవన స్రవంతిలో కలిశారు. దీంతో మావోయిస్టుల కారణంగా అభివృద్ధికి దూరంగా ఉన్న గ్రామాల్లో అభివృద్ధికి అడుగులు పడుతున్నాయి.తెలంగాణ?ఛత్తీస్‌గఢ్ సరిహద్దు గ్రామం కొండపల్లి మావోయిస్టు ప్రభావిత గ్రామం. సవంత్సరాలుగా అక్కడ అభివృద్ధి జాడలేదు. ప్రాథమిక వసతులు కూడా లేకుండా ప్రజలు జీవనం సాగిస్తున్నారు. సమస్యలతో సహవాసం చేస్తున్నారు. మావోయిస్టుల అంతంతో ఇప్పుడు ఆ గ్రామంలో అభివృద్ధి ఆశలు చిగురించాయి. చెక్కించిన మావోయిస్టుల కారణంగా అనేక సంవత్సర్లుగా పెడుతూ ఉన్న ఆటంకాలు తొలగిపోయాయి. ప్రాథమిక వసతులు లేకుండా వింత పరిస్థితుల్లో జీవిస్తున్న ప్రజలకు కొత్త ఆశ కలిగింది.కొండపల్లి గ్రామానికి మొబైల్ టవర్ ఏర్పాటు కావడంతో గ్రామస్తులు సంబరాలు మొదలయ్యాయి. పలువురు దూర ప్రాంత బంధువులతో సంభాషణ జరపడం ప్రారంభించారు, సాంకేతిక పరిజ్ఞానం స్ఫూర్తిగా మారింది. గ్రామానికి రహదారులు, పాఠశాలలు, వైద్య సదుపాయాలు త్వరలో అందుబాటులోకి రానున్నాయి. ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు గ్రామాన్ని కొత్త దిశగా నడిపిస్తున్నాయి.తొలి మూడు అగ్రిమెంట్ల ఆధారంగా, ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం నక్సల్ ప్రభావిత ప్రాంతాల్లో చేపడుతున్న ప్రత్యేక పథకాల ద్వారా కొండపల్లి వంటి గ్రామాలకు సాంకేతిక మరియు మౌలిక వసతులు కల్పిస్తూ అభివృద్ధికి దారి తీస్తోంది. దీంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. మూడు అగ్రిమెంట్లతో తమ భవిష్యత్ మారుతుందని సంబురాలు చేసుకుంటున్నారు. ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం నియాద్ నెల్లార్ వంటి అంటే నా గ్రామము.. నా అభివృద్ధి అనే పథకంలో భాగంగా నక్సల్ ప్రభావిత గ్రామాల్లో కొండపల్లికి మొబైల్ తీసుకువచ్చారు.

# లోకాయుక్త కోసం అన్నాహజారే దీక్ష



**న్యూఢిల్లీ :** సామాజిక కార్యకర్త అన్నాహజారే మరోసారి నిరాహార దీక్ష చేపట్టనున్నట్టు ప్రకటించారు. తన స్వగ్రామం మహారాష్ట్రలోని రాలేగావ్ సిద్ధిలో జనవరి 30న దీక్ష చేస్తున్నట్టు తాజాగా వెల్లడించారు. లోకాయుక్త చట్టం అమలు విషయంలో మహారాష్ట్ర సర్కారు విఫలమయ్యిందని ఆయన ఆరోపించారు. ప్రజా సంక్షేమానికి ఎంతో కీలకమైన ఈ చట్టంపై పలుసార్లు హామీలు ఇచ్చినప్పటికీ దానిని విస్మరిస్తున్నారని హజారే విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వ తీరును వ్యతిరేకిస్తూ తాను నిరాహార దీక్ష చేపట్టనున్నట్లు అన్నాహజారే తెలిపారు. తాను చేపట్టేబోయే ఈ నిరాహార దీక్షయే చివరిది అవుతుందేమోనని ఆయన వ్యాఖ్యానించడం గమనార్హం.లోకాయుక్త చట్టం అమలు కోసం 2022లోనే అన్నా హజారే రాలేగావ్ సిద్ధిలో నిరాహార దీక్షకు దిగారు. అప్పటి ముఖ్యమంత్రిగా ఉన్న ఉద్ధవ్ ఠాక్రే ఇచ్చిన హామీతో దీక్షను విరమించారు. అనంతరం ప్రభుత్వం ఓ కమిటీ ఏర్పాటుచేసి.. బిల్లును తయారుచేసింది. ఈ బిల్లును శాసనసభ ఆమోదించి, రాష్ట్రపతి ఆమోదం కోసం పంపింది. చట్టం విషయంలో ఎటువంటి పురోగతి లేకపోవడంతో క్షేత్రస్థాయిలో అమలు కాలేదని అన్నాహజారే మండిపడ్డారు. ఈ విషయంపై ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్‌కు తాను ఏడుసార్లు లేఖలు రాసినప్పటికీ ఎలాంటి స్పందనా రాలేదన్నారు. అందుకే నిరాహార దీక్ష చేయాలని నిర్ణయించుకున్నట్టు స్పష్టం చేశారు. ఏళ్లు గడుస్తున్నా లోకాయుక్త చట్టాన్ని క్షేత్రస్థాయిలో ప్రభుత్వం ఎందుకు అమలు చేయడం లేదో తెలియట్లేదని ఆయన విమర్శించారు.కాగా, 2011లో జన లోక్‌పాల్‌పై అన్నాహజారే చేపట్టిన ఉద్యమం దేశవ్యాప్తంగా విస్తరించి.. కేంద్రంలోని నాటి యూపీయే ప్రభుత్వం లోక్‌పాల్ చట్టాన్ని తీసుకొచ్చింది. అవినీతి వ్యతిరేక ఉద్యమాన్నిఢిల్లీ రామ్‌లీలా మైదానంలో మొదలుపెట్టిన సంగతి తెలిసిందే. కాలాంతరంలో జన్ లోక్ పాల్ కోసం పట్టుబట్టిన హజారే.. తన ఉద్యమాన్ని కొనసాగిస్తూనే ఉన్నారు. ఇక, 2014 ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకత్వంలోని యూపీయే దారుణ ఓటమికి ఈ ఉద్యమం కూడా ఓ కారణం. బీజేపీ మ్యానిఫెస్టోలో సమర్థ లోక్ పాల్ కోసం హామీ ఇచ్చింది. కానీ, అధికారంలోకి వచ్చిన తర్వాత ఆచరణలో ఒరగబెట్టింది ఏమీ లేదని హజారా విమర్శించారు.

# ఇండిగో వ్యవహారం వెనుక కుట్ర




**న్యూఢిల్లీ :** ఇండిగో సంస్థకు సంబంధించిన విమానాలు అర్థంతరంగా ఆగిపోవడం మనదేశంలో తీవ్ర కలవరాన్ని కలిగించాయి.. వివిధ ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు విమానాశ్రయాలకు పరిమితమయ్యారు. ఉన్నట్టుండి విమానాలు ఆగిపోవడంతో ప్రయాణికులు నరకం చేశారు.. వాస్తవానికి విమానాలు ఆగిపోవడం మన దేశ చరిత్రలో ఇదే తొలిసారి.. ప్రకృతి విపత్తులు చోటు చేసుకున్నప్పుడు.. ఇతర సంఘటనలు చోటు చేసుకున్నప్పుడు విమానాలను నిలిపివేస్తారు. కానీ ఎటువంటి కారణాలు లేకుండానే ఇండిగో సంస్థ విమానాలు ఆపివేయడం దేశవ్యాప్తంగా ఇబ్బందికరమైన వాతావరణాన్ని కలిగించింది.విమానాలు ఆగిపోవడం వెనక టర్కీ దేశం పాత్ర అనుమానాస్పదంగా కనిపిస్తోందని జాతీయ మీడియాలో వార్తలు వస్తున్నాయి. ఇండిగో సంస్థకు టర్కీస్ ఎయిర్ లైన్స్ తో విస్తృతమైన కోడ్ షేర్ బాండింగ్ ఉంది. టర్కీస్ ఎయిర్లైన్స్ ను నేరుగా టర్కీ ప్రభుత్వమే నియంత్రిస్తోంది.కొన్ని సంవత్సరాలుగా భారత్, టర్కీ మధ్య అంత గొప్పగా సంబంధాలు లేవు. ఆపరేషన్ సిందూర్ తర్వాత పాకిస్తాన్ కు టర్కీ బహిరంగ మద్దతు పలికింది. దీంతో భారతీయ కంపెనీలు టర్కీని బహిష్కరించాయి.. అంతేకాదు టర్కీ అధ్యక్షుడి కుమార్తెకు ప్రయోజనం కలిగించే సెలెబి ఏర్పోర్ట్ సర్వీసెస్ కాంట్రాక్టు ను భారత రద్దు చేసింది. అహ్మదాబాదులో ఎయిర్ ఇండియా విమానం ప్రమాదానికి గురికావడానికి ముందు మనదేశంలో టర్కీ దేశానికి చెందిన విమానాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.అహ్మదాబాద్ ప్రమాదం తర్వాత ప్రజలు సహజంగానే ఎయిర్ ఇండియా వైపు దృష్టిస్తారించారు. ఈ కుట్ర అనేక రకాలుగా మలుపులు తిరిగింది.. పుతిన్ మనదేశంలో పర్యటిస్తున్నప్పుడే పశ్చిమ దేశాలు సరికొత్త వ్యూహాలు అవలంబించాయి.. అయితే ఈ వ్యవహారం వెనుక టర్కీ మాత్రమే కాకుండా, ఇంకా చాలా దేశాలు ఉన్నాయని తెలుస్తోంది. 2020లో ట్రంప్ భారత్లో పర్యటిస్తున్నప్పుడు సిఏఏ వ్యతిరేక నిరసనలు ఎలా అయితే వ్యక్తమయ్యాయో.. పుతిన్ భారతలో పర్యటిస్తున్నప్పుడు కూడా పశ్చిమ దేశాలు అదే విధంగా అసౌకర్యానికి గురయ్యాయి.ప్రస్తుతం మన దేశంలో పెళ్లిళ్లు, ఇతర వేడుకలు విస్తృతంగా జరుగుతూ ఉంటాయి. ఈ మార్కెట్ మొత్తాన్ని స్తంభింప చేయడానికి ఈ విధమైన కుట్రలకు పాల్పడ్డారని ఆరోపణలు ఉన్నాయి. ఈ సంక్షోభానికి ఇండిగో సంస్థలో ఉన్న అంతర్గత బలహీనతలు కూడా ఒక కారణమని తెలుస్తోంది. పౌర విమానయాన శాఖ పైలెట్ ల విశ్రాంతి సమయాన్ని పెంచింది.. ఈ నిబంధనలను 2024 జనవరిలో విడుదల చేసింది. అయితే వీటిని ఇండిగో సంస్థ మాత్రం పాటించలేదు.. సొంత పైలెట్ అకాడమీ ఉన్నప్పటికీ సకాలంలో పైలెట్లను ఇండిగో సంస్థ నియమించుకోలేదు. ఇండిగో సంస్థలో గంగువాల్ కుటుంబం తమ వాటాలను నిరంతరం విక్రయించుకునే పనిలో పడింది. అందులో వాటాలను పశ్చిమ దేశాలకు చెందిన బ్యాంకులు కొనుగోలు చేశాయి. అందువల్లే ఇటీవల విమానాలను తెలివిగా నిలిపివేశాయి.ప్రభుత్వం పైలెట్ల విశ్రాంతి సమయాన్ని.. రాత్రి కాలంలో ఆపరేషన్ల నియమాలను అత్యంత కఠిన తరం చేసింది. దీంతో రోజుకు 2300 విమానాలను నడిపే ఇండిగో సంస్థ మీద విపరీతమైన ఒత్తిడి పడింది. పైలెట్లు విమానాలు నడపడానికి సిద్ధంగా ఉన్నప్పటికీ.. కంపెనీ కావాలనే విమానాలను నిలిపివేసిందని తెలుస్తోంది. పలువురు పైలెట్లు విజిల్ బ్లోయర్లుగా ముందుకు వచ్చి ఈ నిజాలను వెల్లడించారు.

# అతడి మాటలు ఎవరూ నమ్మొద్దు

కర్ణాటక కాంగ్రెస్‌లో ముఖ్యమంత్రి మార్పు అంశం మరోసారి కలకలం రేపింది. తన మద్దతుదారుడైన ఎమ్మెల్యే ఇక్బాల్ హుస్సేన్ చేసిన వ్యాఖ్యలపై ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ తీవ్రంగా స్పందించారు. ఇక్బాల్ హుస్సేన్ మాటలను ఎవరూ నమ్మవద్దని, అతడిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని శనివారం వ్యాఖ్యానించారు. అంతకుముందు, ఎమ్మెల్యే ఇక్బాల్ హుస్సేన్ మాట్లాడుతూ, జనవరి 6న డీకే శివకుమార్ ముఖ్యమంత్రి అయ్యే అవకాశాలు ఉన్నాయని అన్నారు. "6, 9 తేదీలు డీకేకు అదృష్ట సంఖ్యలు. ఆయనకు అవకాశం ఇవ్వాలన్న డిమాండ్‌పై అధిషా'నం సానుకూలంగా స్పందిస్తోంది. పార్టీ నిర?యానికి మేమంతా కట్టుబడి ఉంటాం" అని ఆయన పేర్కొన్నారు. ఇక్బాల్ వ్యాఖ్యలకు మరో ఎమ్మెల్యే శివగంగ బసవరాజ్ కూడా మద్దతు పలికారు. ఈ పరిణామాలపై ముఖ్యమంత్రి సిద్ధరామయ్య స్పందిస్తూ.. నాయకత్వ మార్పు విషయంలో పార్టీ అధిషా'నం ఏ నిర్ణయం తీసుకున్నా దానికి కట్టుబడి ఉంటానని స్పష్టం చేశారు. నాయకత్వ మార్పుపై ఎవరూ బహిరంగంగా మాట్లాడవద్దని పార్టీ నాయకత్వం పలుమార్లు హెచ్చరించినప్పటికీ, నేతలు వ్యాఖ్యలు చేస్తూనే ఉన్నారు. కాగా, తన బలాన్ని ప్రదర్శించేందుకు విందు సమావేశం ఏర్పాటు చేస్తున్నారన్న ప్రచారాన్ని కూడా డీకే శివకుమార్ కొట్టిపారేశారు. తన తరఫున ఎవరూ మాట్లాడవద్దని, పార్టీలో ముఖ్యమంత్రితో



సహా 140 మంది ఎమ్మెల్యేలు ఒకే గ్రూప్ అని ఆయన స్పష్టం చేశారు.


## శివరాజ్ సింగ్ చౌహాన్‌కు పొంచి ఉన్న ముప్పు..



మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు పాకిస్థాన్ గూఢచార సంస్థ ఐఎస్ఐ నుంచి ముప్పు పొంచి ఉన్నట్లు కేంద్ర హోంశాఖ హెచ్చరించింది. ఈ మేరకు ఇంటెలిజెన్స్ వర్గాల నుంచి కూడా సమాచారం అందడంతో కేంద్రం ఇప్పటికే ఆయనకు కల్పిస్తున్న జెడ్ ప్లస్ భద్రతని మరింత కట్టుదిట్టం చేసింది. కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌ను పాక్ గూఢచార సంస్థ ఐఎస్ఐ లక్ష్యంగా చేసుకుందని, ఆయన గురించిన సమాచారాన్ని ఐఎస్ఐ సేకరిస్తున్నట్లు తాము గుర్తించామని పేర్కొంటూ మధ్యప్రదేశ్ డీజీపీకి కేంద్ర హోంశాఖ ఒక లేఖ పంపింది. ఈ హెచ్చరికలతో అప్రమత్తమైన భద్రతా సిబ్బంది, భోపాల్‌లోని ఆయన నివాసం వద్ద భద్రతను సమీక్షించి పటిష్టం చేశారు. అటు ఢిల్లీలోని ఆయన అధికారిక నివాసం వద్ద కూడా భద్రతను పెంచారు. ప్రస్తుతం ఉన్న భద్రతాసిబ్బందికి అదనంగా మరి కొంతమందిని మోహరించారు. అయితే ఇప్పటికే %%ం సెక్యూరిటీ ఉండగా.. దానిని మరింత పటిష్టం చేయడం కోసం ఎంతమందిని పెంచారనే విషయాన్ని మాత్రం వెల్లడించలేదు. అయితే ఈ హెచ్చరికల నేపథ్యంలోనూ శివరాజ్ సింగ్ చౌహాన్ తన రోజువారీ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. శనివారం భోపాల్‌లోని స్మార్ట్ సిటీ పార్కులో మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రతిరోజూ మొక్కలు నాటాలనే తన సంకల్పంలో భాగంగా ఈ కార్యక్రమం చేపట్టానని, పచ్చదనం పెంచేందుకు అందరూ కలిసి రావాలని ఆయన సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. కాగా భారత్‌లో జెడ్ ప్లస్ కేటగిరీని అత్యంత కట్టుదిట్టమైన భద్రతగా పరిగణిస్తారు. ఈ కేటగిరీ కింద 10 మందికి పైగా ఎన్ఎస్‌జీ కమాండోలతోపాటు, మొత్తం 55 మంది శిక్షణ పొందిన సిబ్బంది ఒక వ్యక్తి భద్రతా విధుల్లో ఉంటారు. ఈ కమాండోలు మార్షల్ ఆర్ట్స్‌లోనూ నిషా?తులు.

## 'ఇలాంటి వాళ్లకు గుణపాఠం నేర్పాలి'

## హిట్ అండ్ రన్ కేసులో సుప్రీంకోర్టు వ్యాఖ్య



మహారాష్ట్ర రాజధాని ముంబైలో గత ఏడాది చోటుచేసుకున్న హిట్ అండ్ రన్ కేసులో సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. తనకు బెయిల్ ఇవ్వాల్సిందిగా కోరుతూ.. నిందితుడు మిహిర్ షా వేసిన పిటిషన్‌పై దర్యాప్తు చేపట్టేందుకు నిరాకరించింది. ఇలాంటి వాళ్లకు తగిన గుణపాఠం నేర్పించాల్సిందేనని న్యాయస్థానం వ్యాఖ్యానించింది. బైక్‌పై వెళ్తున్న దంపతులను నిందితుడు తన కారుతో అతివేగంగా ఢీకొట్టడమే కాకుండా, అక్కడి నుంచి పరారయ్యాడని జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ ఏజీ మాసిహ్‌లతో కూడిన ధర్మాసనం పేర్కొన్నది. చేసిన నేరానికి అతడు కొద్ది రోజులపాటు జైల్లోనే ఉండాలని ఆదేశించింది. కాగా గత ఏడాది ముంబైలోని వర్లీ ప్రాంతంలో శివసేన నేత రాజేశ్ షా కుమారుడు మిహిర్ షా మద్యం మత్తులో బీఎండబ్ల్యూ కారును వేగంగా నడుపుతూ ముందు వెళ్తున్న స్కూటీని ఢీకొట్టాడు. దాంతో స్కూటీపై ఉన్న దంపతులు ఎగిరిపడ్డారు. అనంతరం కారు మహిళపై నుంచి దూసుకెళ్లింది. ఈ ఘటనలో కావేరి నక్వా (45) అనే మహిళ అక్కడికక్కడే మరణించింది. ఆమె భర్త గాయపడ్డారు. ఇదిలావుంటే ప్రమాదం తర్వాత మిహిర్ కొద్ది దూరంలో తన కారును వదిలేసి ఆటోలో అక్కడి నుంచి పరారయ్యాడు. అనంతరం పోలీసులు అతడిని అరెస్టు చేశారు. ఈ క్రమంలో హిట్ అండ్ రన్ కేసులో బెయిల్ ఇవ్వాలని మిహిర్ ముంబై హైకోర్టులో పిటిషన్ వేశారు. కానీ న్యాయస్థానం బెయిల్‌ను తిరస్కరించింది. దాంతో అతడు సుప్రీంకోర్టును ఆశ్రయించాడు.

## ఢిల్లీలో 'తీవ్ర'స్థాయికి వాయు కాలుష్యం...



దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం మరోసారి ప్రమాదకర స్థాయికి చేరింది. గాలి నాణ్యత 'తీవ్ర' కేటగిరీకి పడిపోవడంతో, వాయు నాణ్యత నిర్వహణ కమిషన్ శనివారం కీలక నిర?యం తీసుకుంది. ఢిల్లీ-ఎన్‌సీఆర్ వ్యాప్తంగా గ్రేడెడ్ రెస్పాన్స్ యాక్షన్ ప్లాన్ (గ్రాప్) కింద మూడో దశ ఆంక్షలను తక్షణమే అమలులోకి తెస్తున్నట్లు ప్రకటించింది. శుక్రవారం ఉదయం ఢిల్లీ వాయు నాణ్యత సూచీ (ఏక్యూఐ) 400 మార్కును దాటడమే ఈ నిర?యానికి కారణం. గత మూడు రోజులుగా ఏక్యూఐ క్రమంగా పెరుగుతూ వచ్చింది. డిసెంబర్ 10న 259గా ఉన్న సూచీ, 12వ తేదీ నాటికి 349కి చేరి, చివరకు 'తీవ్ర' స్థాయిని దాటింది. చాలా తక్కువ వేగంతో వీస్తున్న గాలులు, స్థిరమైన వాతావరణం కారణంగా కాలుష్య కారకాలు గాలిలోంచి బయటకు వెళ్లకుండా ఢిల్లీ-ఎన్‌సీఆర్ పరిధిలోనే పేరుకుపోయాయని %జూుావీ% వివరించింది. ముఖ్యంగా శీతాకాలంలో అధికంగా ఉండే పీఎం 2.5 కణాలు ప్రమాదకర స్థాయిలో ఉన్నట్లు వెల్లడించింది. మూడో దశ ఆంక్షలలో భాగంగా, ఇప్పటికే అమల్లో ఉన్న ఒకటి, రెండు దశల నిబంధనలతో పాటు మరిన్ని కఠిన చర్యలు చేపట్టనున్నారు. ముఖ్యంగా, ఢిల్లీ బయట రిజిస్టర్ అయిన బీఎస్-4 డీజిల్ తేలికపాటి వాణిజ్య వాహనాలు (%ూజుం%) రాజధానిలోకి ప్రవేశించడంపై నిషేధం విధించారు. అయితే, నిత్యావసర సరుకులు, అత్యవసర సేవలు అందించే వాహనాలకు దీని నుంచి మినహాయింపు ఇచ్చారు. అదే సమయంలో, బీఎస్-3, అంతకంటే పాత డీజిల్ వాణిజ్య వాహనాలపై పూర్తి నిషేధం కొనసాగుతుందని, వాటికి అత్యవసర సేవల్లో ఉన్నప్పటికీ ప్రవేశం లేదని స్పష్టం చేశారు. నిర్మాణ ప్రదేశాల్లో దుమ్ము నియంత్రణ చర్యలను కఠినంగా తనిఖీ చేయాలని, కాలుష్యానికి కారణమయ్యే కార్యకలాపాలపై నిఘా పెంచాలని అధికారులను %జూుావీ% ఆదేశించింది. పౌరులందరూ 'గ్రాప్-3' నిబంధనలను పాటించి సహకరించాలని కోరింది. వాతావరణ శాఖ అంచనాల ఆధారంగా గాలి నాణ్యతను నిరంతరం సమీక్షిస్తామని సబ్-కమిటీ తెలిపింది.

# రేవంత్ సర్కార్ సరికొత్త రికార్డు..

## బీఆర్ఎస్ హయాం కంటే రెట్టింపు, 2 ఏళ్లలో రూ.1685 కోట్లు పంపిణీ

**హైదరాబాద్ :** తెలంగాణ ప్రభుత్వం కొత్త రికార్డు సృష్టించింది. సీఎం రిలీఫ్ ఫండ్ పంపిణీకి సంబంధించి అరుదైన మైలురాయిని అందుకుంది. అధికారంలోకి వచ్చిన గత రెండేళ్లలో 3.76 లక్షల మంది లబ్ధిదారులకు డబ్బులు అందించించి. ఆపదలో ఉన్నవారికి ఏకంగా రూ. 1,685.79 కోట్ల వైద్య సహాయం అందించింది. ఇక గత ప్రభుత్వ హయాంలో ఇచ్చిన నిధులతో పోలిస్తే.. ఇది దాదాపు రెట్టింపు అని అధికార వర్గాలు వెల్లడించాయి.తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఇటీవలె రెండేళ్లు పూర్తి చేసుకున్న వేళ.. తాజాగా ప్రభుత్వం ముఖ్యమైన రికార్డును అందుకుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) పంపిణీలో కాంగ్రెస్ ప్రభుత్వం సరికొత్త రికార్డును దక్కించుకుంది. 2023 డిసెంబర్ 7వ తేదీ నుంచి 2025 డిసెంబర్ 6వ తేదీ వరకు గత రెండేళ్లలో మొత్తం 3,76,373 మంది లబ్ధిదారులకు రూ. 1,685.79 కోట్ల వైద్య సహాయాన్ని అందించినట్లు గణాంకాలు చెబుతున్నాయి.ఇక గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నపుడు.. ఏటా సగటున రూ. 450 కోట్లు మాత్రమే సీఎం రిలీఫ్ ఫండ్ పంపిణీ అయ్యేది. కానీ సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో సంవత్సరానికి సగటున రూ. 850 కోట్ల మేర నిధులను వెచ్చించినట్లు లెక్కలు చెబుతున్నాయి. ఈ గణాంకాలు పేద, మధ్యతరగతి ప్రజల ఆరోగ్యానికి ప్రభుత్వం ఎంతటి



ప్రాధాన్యత ఇస్తోందో స్పష్టం చేస్తున్నాయని ప్రభుత్వ వర్గాలు వెల్లడిస్తున్నాయి.ఇక సీఎం సహాయ నిధి ద్వారా రాష్ట్ర ప్రజలకు వైద్య సహాయం రెండు ప్రధాన విధానాల్లో అందుతోంది. మొదటిది లెటర్ ఆఫ్ క్రెడిట్ (ఎల్ఓసీ) విధానం ద్వారా 27,421 మంది లబ్ధిదారులకు రూ. 533.69 కోట్ల సహాయాన్ని అందించారు. ఈ సహాయం నిమ్స్, ఎంఎన్జే క్యాన్సర్ ఆస్పత్రి వంటి ప్రభుత్వ ఆసుపత్రుల్లో చికిత్స కోసం ముందుగానే ఖర్చు భరించేందుకు విడుదల చేశారు. ఈ లెటర్ ఆఫ్ క్రెడిట్ ద్వారా నిమ్స్ ఆస్పత్రిలో ఎక్కువగా కేసులు మంజూరు కావడం వల్ల పేదలకు అత్యాధునిక వైద్య సేవలు ఆర్థిక భారం లేకుండా అందుబాటులోకి వచ్చాయని సర్కార్ పేర్కొంది.ఇక రెండో మార్గం.. వివిధ రకాల అనారోగ్యం, రోగాలతో ప్రైవేటు లేదా కార్పొరేట్ ఆస్పత్రుల్లో చికిత్స తీసుకున్న వారు.. అక్కడ ట్రీట్‌మెంట్ ఖర్చులు చెల్లిస్తారు. ఆ తర్వాత సీఎం రిలీఫ్ ఫండ్ కోసం దరఖాస్తు చేసుకుని.. తిరిగి పొందే రీయింబర్స్‌మెంట్ విధానం ద్వారా అందిస్తున్నారు. ఈ విధానంలో గత 2 ఏళ్లలో రాష్ట్రంలో 3,48,952 మందికి రూ. 1,152.10 కోట్లు అందించినట్లు ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయి.మరోవైపు.. సీఎంఆర్ఎఫ్ నిధుల పంపిణీ ప్రక్రియలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం పూర్తి పారదర్శకత పాటిస్తోందని సంబంధిత వర్గాలు పేర్కొంటున్నాయి. ఇందులో ఏ ఒక్క దళారీ డబ్బులు దండుకునే అవకాశం లేకుండా దరఖాస్తులను పూర్తిగా ఆన్‌లైన్ విధానంలోనే స్వీకరిస్తున్నట్లు తెలిపాయి. ఆధార్ ధృవీకరణ తర్వాత.. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను నేరుగా లబ్ధిదారుడి పేరు, బ్యాంక్ ఖాతా వివరాలతో జారీ చేస్తున్నట్లు వెల్లడించాయి.సాధారణంగా సంవత్సరానికి రూ. 1.60 లక్షల లోపు కుటుంబ ఆదాయం ఉన్న తెలంగాణ నివాసితులు ఈ పథకానికి అర్హులు అని ప్రభుత్వం తెలిపింది. ఆరోగ్యశ్రీ పథకానికి అదనంగా పనిచేస్తున్న ఈ సీఎం సహాయ నిధి.. అనారోగ్యం కారణంగా ఆర్థికంగా కుంగిపోయే కుటుంబాలకు గొప్ప భరోసా ఇస్తూ.. ప్రజారోగ్యం పట్ల ప్రభుత్వ నిబద్ధతను తెలియజేస్తోంది.

# మరోసారి వార్తల్లోకి దువ్వాడ శ్రీనివాస్, దివ్వెల మాధురి జంట

**హైదరాబాద్ :** లుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్, దివ్వెల మాధురి జంట మరోసారి వార్తల్లోకి ఎక్కారు. మాధురి పుట్టినరోజు సందర్భంగా గురువారం రాత్రి మొయినాబాద్ ఫామ్‌హౌస్‌లో నిర్వహించిన పార్టీపై పోలీసులు దాడి చేశారని సమాచారం. అనుమతి లేకుండా మద్యం, హుక్కా పరికరాలతో పార్టీ చేసుకుంటున్నారనే సమాచారంతో ఈ ఆకస్మిక తనిఖీ జరిగిందని తెలుస్తోంది. ఈ ఘటనతో వీరిద్దరూ పోలీసుల అదుపులోకి వెళ్లినట్లు సమాచారం.తెలుగు రాష్ట్రాల్లో ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్, దివ్వెల మాధురి జంట గురించి తెలియని వారుండరు. ఇక తాజాగా దివ్వెల మాధురి బిగ్‌బాస్ షోలో పాల్గొని, తన పాపులారిటీని మరింత పెంచుకుంది. ఈ లవ్‌బర్డ్స్ గురించి నిత్యం ఏదో వార్త వస్తూనే ఉంటుంది. ఈక్రమంలో తాజాగా దువ్వాడ శ్రీనివాస్ , మాధురిలు వివాదంలో చిక్కుకున్నారు. ఈ జంటను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. మాధురి బర్త్‌డే సందర్భంగా మొయినాబాద్‌లోని ది పెండెంట్ ఫామ్‌హౌస్‌లో పార్టీ నిర్వహించి... అనుమతి లేకుండా మద్యం తీసుకుంటున్నారనే సమాచారంతో.. ఎస్ఓటీ పోలీసులు దాడి చేసి, వారిని అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం.డిసెంబర్ 12న దివ్వెల మాధురి పుట్టిన రోజు సందర్భంగా మొయినాబాద్‌లోని ది పెండెంట్



ఫామ్‌హౌస్‌లో దువ్వాడ శ్రీనివాస్ గురువారం రాత్రి పార్టీ నిర్వహించారని తెలుస్తోంది. అయితే ఈ పార్టీకి ఎలాంటి అనుమతి లేదని సమాచారం. అలానే పార్టీలో మద్యంతో పాటు మత్తు పదార్థాలు కూడా ఉన్నాయని వార్తలు వెలుగులోకి వస్తున్నాయి. ఈ పార్టీ గురించి స్థానిక పోలీసులకు, ఎస్ఓటీ పోలీసులకు అందిన పక్కా సమాచారంతో ఫామ్‌హౌస్‌పై సంయుక్తంగా దాడి చేసి బర్త్‌డే పార్టీని భగ్నం చేశారు. ఎలాంటి అనుమతి లేని 10 విదేశీ మద్యం బాటిళ్లు, ఏడు హుక్కా పరికరాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారని తెలుస్తోంది. ప్రస్తుతం పోలీసులు దువ్వాడ శ్రీనివాస్, దివ్వెల మాధురిలను అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం.దువ్వాడ శ్రీనివాస్ ఆంధ్రప్రదేశ్ శాసన మండలిలో సభ్యుడిగా (ఎమ్మెల్సీగా) పనిచేస్తున్నారు. 2024లో ఆయన తన కుటుంబాన్ని విడిచిపెట్టి దివ్వెల మాధురితో కలిసి ఉంటున్నారు. టెక్కలిలోని దువ్వాడ నివాసం ముందు ఆయన భార్యాపిల్లలు ధర్నా చేయడంతో ఈ జంట వ్యవహారం వెలుగులోకి వచ్చింది. ఇక అప్పటి నుంచి వీరిద్దరూ ఓపెన్‌గా తమ బంధం గురించి మాట్లాడుతున్నారు. బయట ఫంక్షన్లు, కార్యక్రమాలకు జంటగా కలిసే వెళు న్నారు.ఇదిలా ఉంటే.. బిగ్‌బాస్ 9 తెలుగుకి దివ్వెల మాధురి వైల్డ్‌కార్డ్ ఎంట్రీగా వెళ్లింది. ముచ్చటగా మూడు వారాల పాటు హౌస్‌లో ఉంది దివ్వెల మాధురి. మొదటి వారం ఆమెని ఎవరూ నామినేట్ చేయలేదు. ఇక రెండో వారం తనే తనూజతో డైరెక్ట్ నామినేషన్ చేయించుకొని, బిగ్‌బాస్ హౌస్ నుంచి ఎలిమినేట్ అయి బయటికొచ్చేసింది. శివాజీకి ఇచ్చిన ఇంటర్వ్యూ, మరో యూట్యూబ్ ఛానెల్ ఇంటర్వ్యూ తెగ వైరల్ అయ్యాయి.

# సిరిసిల్లకు రామంటున్న కలెక్టర్‌లు

**కరీంనగర్ :** సిరిసిల్ల కలెక్టర్. ఈ పదం వినగానే టక్కున గుర్తుకొచ్చేది కాంట్రవర్సీ ఐఏఎస్ సందీప్ కుమార్ ఝా. ఆయన ఉన్నన్ని రోజుల్లో ఏదో ఒక రచ్చతో నిత్యం వార్తల్లో నిలిచారు. కట్ చేస్తే ఆయన ట్రాన్స్‌ఫర్ అయిపోయారు. ఆ తర్వాత సిరిసిల్ల జిల్లా కలెక్టర్‌గా వెళ్లాలంటేనే ఐఏఎస్ అధికారులు వెనకడుగువేస్తున్నారట. ఇక్కడ విపరీతమైన రాజకీయ ఒత్తిళ్లు, కోర్టు నోటీసులు అంటూ చిక్కులు ఫేస్ చేయాల్సి వస్తుందని జంకుతున్నారట.ప్రాధాన్యం లేని పోస్ట్ అయినా ఫర్వాలేదు కానీ.. సిరిసిల్ల కలెక్టర్‌గా మాత్రం పనిచేయలేమని గుసగుసలు పెట్టుకుంటున్నారట ఐఏఎస్ అధికారులు. జిల్లా కేంద్రంగా ఉన్న సిరిసిల్ల నియోజకవర్గానికి మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎమ్మెల్యేగా ఉన్నారు. సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్‌గా కేకే మహేందర్‌రెడ్డి ఉండగా..పక్కనే ఉన్న వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రభుత్వ విప్‌గా కొనసాగుతున్నారు. దీంతో రాజన్న సిరిసిల్ల జిల్లాల్లో అటు కేకే మహేందర్‌రెడ్డి, ఇటు ఆది శ్రీనివాస్ తమ మాట నెగ్గించుకునే ప్రయత్నం చేస్తున్నారట. ఈ క్రమంలో గత కలెక్టర్ ఆ ఇద్దరి నేతల మధ్య నలిగిపోయారన్న టాక్ ఉంది.సిరిసిల్ల జిల్లా కలెక్టర్‌గా పనిచేసిన సందీప్ కుమార్ ఝా..కాంట్రవర్సీ ఆఫీసర్‌గా వార్తల్లో ఎక్కడానికి లోకల్ పాలిటిక్సే కారణమట. ముందుగా కేకే మహేందర్‌రెడ్డి చెప్పినట్లుగా పనిచేసి సందీప్‌కుమార్ ఝా బీఆర్ఎస్‌కు టార్గెట్ అయ్యారట. లాస్ట్‌కు కేటీఆర్ ఫోటోతో పెట్టుకున్న టీ స్టాల్‌ను తీయించి విమర్శల పాలయ్యారు సందీప్‌కుమార్ ఝా. దీంతో ఓ దశలో కేటీఆర్..ఆయన కలెక్టర్ కాదు, కాంగ్రెస్ కార్యకర్త అని..కాంగ్రెస్ కండువా వేసుకుని కుర్చీలో కూర్చోండని విమర్శించారు.ఆ తర్వాత అధికార పార్టీ విప్ ఆది శ్రీనివాస్‌కు ప్రోటోకాల్ పాటించకుండా..చివరకు కేకే మహేందర్, ఆది శ్రీనివాస్ ఎవరి మాట లెక్క చేయకుండా పనిచేసుకుంటూ వెళ్లిపోయారట. దీంతో ఆయనను సిరిసిల్ల నుంచి ట్రాన్స్‌ఫర్ చేశారన్న ప్రచారం ఉంది. అందుకే ఇప్పుడు సిరిసిల్ల కలెక్టర్‌గా ఎవరు వెళ్లాలన్నా..ఇద్దరు అధికార పార్టీ నేతలు..ప్రధాన ప్రతిపక్ష పార్టీ కీలక నేత మధ్య నలిగిపోవాల్సి వస్తుందని టెన్షన్ పడుతున్నారట. పైగా కోర్టు నోటీసులు..భూ




పరిహారాలు అంటూ తలనొప్పులు ఉంటాయని సిరిసిల్ల కలెక్టర్‌గా పోస్టింగ్ అంటేనే వెనకడుగు వేస్తున్నారట.సిరిసిల్ల జిల్లా కలెక్టర్‌గా విధుల్లో చేరిన హరిత నెల రోజుల్లోపే దీర్ఘకాలిక సెలవుల్లో వెళ్లారు. జిల్లా తొలి మహిళా కలెక్టర్‌గా హరిత సెప్టెంబర్ 29న బాధ్యతలు స్వీకరించగా..అక్టోబరు 22న లాంగ్‌లీవ్‌పై వెళ్లారు. జిల్లా అదనపు కలెక్టర్‌గా విధుల్లో చేరిన గరీమా అగర్వాల్ ఇంచార్జ్ కలెక్టర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. అయితే కలెక్టర్‌గా వచ్చి చార్జ్ తీసుకున్న నెల రోజుల వ్యవధిలోనే హరిత లీవ్‌లో వెళ్లడంపై రకరకాల చర్చ జరుగుతోంది. పేరుకు చైల్డ్‌కేర్ లీవ్‌పై వెళ్లినా..అసలు విషయం మాత్రం వేరే ఉందని అధికారికవర్గాలు అంటున్నాయి.ఛార్జ్ తీసుకున్న రోజుల వ్యవధిలోనే హైకోర్టు నుంచి పిలుపు రావడంతో బాగా ఆమె ఇబ్బందికరంగా ఫీల్ అయ్యారట. అటు అధికార కాంగ్రెస్ పార్టీ నేతలు, ఇటు ప్రతిపక్ష బీఆర్ఎస్ నుంచి ప్రెజర్‌తో ఏంచేయాలో తెలియక లీవ్‌లో వెళ్లిపోయారన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. అంతే కాకుండా స్పెషల్ సెక్రటరీ క్యాడర్‌లో ఉన్న తనను తిరిగి జిల్లా కలెక్టర్‌గా పంపించడంపై కూడా ఐఏఎస్ హరిత అసంతృప్తిగా ఉండటం కూడా ఓ కారణమంటున్నారు.వాస్తవానికి లీవ్‌లో ఉన్న కలెక్టర్ హరిత ఈ నెల 24న రీజాయిన్ అవ్వాల్సి ఉంది. కానీ మరోసారి సెలవు పొడిగింపు కోసం దరఖాస్తు చేసుకోవడంతో మరో 20 రోజులు ఎక్స్‌టెండ్ అయింది. డిసెంబర్ 12 వరకు ఇంచార్జ్ కలెక్టర్‌గా విధుల్లో ఉంటారు గరిమా అగర్వాల్. పంచాయతీ ఎన్నికలు జరుగుతున్న క్రమంలో ఐఏఎస్‌ల బదిలీలు జరిగే అవకాశాలు లేకపోవడంతో సిరిసిల్ల కలెక్టర్ సెలవుల తర్వాత విధుల్లోకి వస్తారా.? లేక మరోసారి లీవ్ పొడిగింపు కోరతారా అనేది ఉత్కంఠ రేపుతోంది. ఒకవేళ హరిత సిరిసిల్ల కలెక్టర్‌గా కొనసాగడానికి ఆసక్తి చూపకపోతే..ప్రస్తుతం సిరిసిల్ల జిల్లా ఇంచార్జ్ కలెక్టర్‌గా ఉన్న గరిమా అగర్వాల్‌కే పూర్తిస్థాయి బాధ్యతలు ఇస్తారనే ప్రచారం జరుగుతోంది.

## తెలంగాణలో నేడు మలిదశ పంచాయతీ పోరు..

-మొదటిపేజీ తరువాయి

లక్ష్యంగా చేసుకొని విచ్చలవిడిగా ఖర్చు చేస్తున్నట్లు సమాచారం. ఇంటింటికి తిరిగి నగదు, మద్యం, మాంసాహారం ఇస్తూ ఓటర్లను ప్రసన్నం చేసుకునే ప్రయత్నాలు కొనసాగిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. డబ్బు అయితే ఫోన్ పే లాంటి మాధ్యమాల ద్వారా నగదు పంపిణీ చేస్తున్నట్లు సమాచారం. మరోవైపు కుల సంఘాల వారీగా తాయిలాలు, హామీలు ఇస్తు మచ్చిక చేసుకుంటూ అభ్యర్థులు రాత్రి పగలు తేడా లేకుండా శ్రమిస్తున్నట్లుగా సమాచారం. ముఖ్యంగా శంషాబాద్, షాద్ నగర్, కేశంపేట ప్రాంతాల్లో ఓటుకు 5 వేల నుంచి 10 వేల వరకు పంచినట్లు సమాచారం. పోలింగ్ రోజు మద్యం దుకాణాలు బంద్ ఉంటాయి. ఇక రెండో విడత ఎన్నికల సందర్భంగా పోలింగ్ కేంద్రాల్లో 144 సెక్షన్ అమలు ఉంటుందని ఆయా జిల్లాల కలెక్టర్లు తెలిపారు. సమస్యాత్మక ప్రాంతాల్లో ఇప్పటికే పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. అయితే..తొలిదశ పోరు కొన్ని చెదురుమదురు సంఘటలను మినహా ప్రశాంతంగా జరిగినట్లు అధికారులు తెలిపారు.

## 2, 3 విడతల్లో ఏం చేద్దాం?

-మొదటిపేజీ తరువాయి

దోహదపడిన కారణాలు రెండో విడతలో కూడా నాయకులతో చర్చించి ఫలితాలు ఖాతాలో వేసుకోవడానికి సూచనలిస్తున్నారు. మద్దతుదారులు ఎక్కడెక్కడ బలహీనంగా ఉన్నారో వివరాలు సేకరిస్తున్నారు. ఇదే సమయంలో గెలిచిన సీట్ల ఆధారంగా ద్వితీయ స్థానంలో బీఆర్?ఎస్? కూడా ప్రత్యేకమైన ద ృష్టి సారిస్తుంది. ఎన్నికలకు ఈ గెలుపు బలం : మున్ముందు జరిగే ఎంపీటీసీ, జడ్పీటీసీ, మున్సిపల్ , కార్పొరేషన్ ఎన్నికలకు ఈ సర్పంచ్ ఎన్నికల్లో గెలుపు కొండంత బలాన్నిస్తుందనే ధీమాతో సీట్ల కోసం పట్టును పెంచుతున్నారు. గతంతో పోలిస్తే బీజేపీ మెరుగైన ఫలితాలు సాధించింది. దీంతో ఆ పార్టీలో కొత్త ఉత్సాహం నిండింది. ఇదే తరహాలో రెండు, మూడు విడతల్లో కూడా వీలైనన్నీ సీట్లను దక్కించుకోవడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. బలమైన స్థానాలపైనే మద్దతు : ఏఏ గ్రామాల్లో పార్టీ మద్దతుదారులు బలంగా ఉన్నారో గుర్తిస్తూ, ఆ పార్టీల నాయకులు ఎక్కువగా ద ృష్టి పెడుతున్నారు. అక్కడి అభ్యర్థుల బలాలు, బలహీనతలు గుర్తిస్తూ అవసరమైన సలహాలు, సూచనలిస్తున్నారు. గ్రామంలో పార్టీల మద్దతుదారులు ఎంత బలంగా ఉన్నారో గుర్తిస్తున్నారు. బలంగా, బలహీనతగా ఉన్న వారిని గుర్తిస్తూ అవసరమైన సలహాలు, సూచనలు ఇస్తున్నారు. ప్రత్యర్థితో పోలిస్తే ప్రచారంలో ఎక్కడా తగ్గొద్దనే విషయాన్ని తెలుపుతున్నారు. ముందు రోజు పోల్ మేనేజ్?మెంట్? విషయమై ప్రత్యేక శ్రద్ధ చూపించాలని ఆదేశాలు ఇస్తున్నారు.

**ఓటర్లను ఆకర్షించడానికి ఆలోచనలు**

గెలుస్తామనుకున్న చోట ఓటర్లను తమ వైపుకు తిప్పుకోవడానికి ఎలాంటి ఆలోచనలు చేస్తే బాగుంటుందనే విషయాలను మూడు పార్టీల నేతలు నాయకులతో చర్చిస్తున్నారు. వారిని గెలిపించడానికి ప్రయోజనాలు ఆకట్టుకునే విధంగా వివరించాలని సూచిస్తున్నారు. బీజేపీ, బీఆర్?ఎస్?, కాంగ్రెస్? ముఖ్య నేతలు ఈ నెల 14,17 తేదీల్లో జరగనున్న రెండు, మూడు విడత ఎన్నికల్లో మెరుగైన విజయాలు సాధించడానికి అవసరమైన వ్యూహాలను పన్నుతున్నారు.

**తొలి విడత ఎన్నికల్లో ఫలితాలు ఇలా**

గురువారం జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల తొలి విడత ఫలితాల్లో సగానికి పైగా స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించింది. మొత్తం పోలింగ్ 84.28 శాతంగా నమోదయ్యింది. అందులో కాంగ్రెస్ మద్దతుదారులు 2,335 స్థానాల్లో గెలుపును ఖాతాలో వేసుకున్నారు. బీఆర్ఎస్ అభ్యర్థులు 1,168 స్థానాల్లో గెలిచారు. 538 చోట్ల స్వతంత్రులు, ఇతరులు గెలుపొందారు. బీజేపీ అభ్యర్థులు 189 స్థానాల్లో జెండా ఎగురవేశారు.

## నాయకుల ప్రచార హోరు మారని ప్రజల తీరు.!

**నిజాంపేట,డిసెంబర్13(సూర్యరేఖ)**



అభినవ సమాజం
నవయుగ సమూహం
ఆది పత్యంపై పోరు
నాయకుల ప్రచార హోరు
మారని ప్రజల తీరు
కానుకల కోసం మారరు వీరు
రాత్రికి రాత్రి ధనం ఇచ్చేరు
తెల్లవారేదాకా మత్తులో మునిగేరు
చివరికి ఓటు ఎవరికో వేసేరు
గెలిచేది ఎవరో పట్టించుకోరు
ఇదే ఇదే మన జనం తీరు
మారరు మారబోరూ
మార్పు కోరు
మార్పుకోరు..
సరియైన నాయకుడు ప్రజల నుండి వస్తాడు..

## పిల్లల పాలిట పాయిజన్ 2047గా మారిన రేవంత్ రెడ్డి

-మొదటిపేజీ తరువాయి

పట్టెడన్నం పెట్టలేక పోతున్నావని మండిపడ్డారు. విద్యాశాఖ మంత్రిగా, ముఖ్యమంత్రిగా రేవంత్ అట్టర్ ఫ్లాప్ అయ్యాడని దుయ్యబట్టారు. ఫుడ్ పాయిజన్ బారిన పడి హైదరాబాద్ కింగ్ కోఠి దవాఖానలో చికిత్స పొందుతున్న బాగ్ లింగంపల్లి మైనారిటీ గురుకుల పాఠశాల విద్యార్థులను బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ముఠా గోపాల్, కాలేరు వెంకటేశ్ కలిసి హరీశ్ రావు పరామర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. '?రాష్ట్రంలో ప్రతిరోజూ ఏదో ఒక గురుకుల పాఠశాలలో, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు కలుషిత ఆహారం తిని హాస్పిటల్ పాలవుతున్నారు. మొన్న షామీర్‌పేట బీసీ గురుకుల పాఠశాలలో అన్నంలో పురుగులు వస్తున్నాయని విద్యార్థులు ఏకంగా పోలీస్ స్టేషన్‌కి వెళ్లే పరిస్థితి వచ్చింది. రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై విద్యార్థులే ఫిర్యాదు చేశారు. నిన్న మాదాపూర్‌లోని చందునాయక్ తండాలో మధ్యాహ్న భోజనం వికటించి 43 మంది పిల్లలు దవాఖానలో చేరారు. ఇప్పుడు ముషీరాబాద్ నియోజకవర్గంలో బాగ్ లింగంపల్లి మైనార్టీ గురుకులంలో కలుషిత ఆహారం తిని 90 మంది ఆసుపత్రి పాలయ్యారు. రేవంత్ రెడ్డి విజన్ 2047 అని డబ్బా కొట్టుకుంటున్నాడు. ఇది విజన్ 2047 కాదు.. విద్యార్థుల పాలిట పాయిజన్ 2047గా మారింది. రేవంత్ రెడ్డి పిల్లల పాలిట పాయిజన్ 2047గా మారిండు. నీకు నిజాయితీ ఉంటే గురుకులాల్లోని పిల్లలకు కడుపునిండా అన్నం పెట్టు.ఆసుపత్రిలో చేరిన విద్యార్థులు తిరిగి మళ్లీ హాస్టల్‌కి వెళ్ళము అని భయపడి చెబుతున్నారు. ప్రభుత్వ హాస్టళ్లలో పిల్లలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని బతుకుతున్నారు. కేసీఆర్ హయాంలో సన్నబియ్యంతో మంచి నాణ్యమైన ఆహారం విద్యార్థులకు అందేది. ఇప్పుడు దొడ్డు బియ్యం పెడుతున్నారు, అన్నం ఉడకడం లేదు, సరైన భోజనం పెట్టట్లేదని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. టీవీ యాడ్లు, పేపర్ యాడ్ల కోసం మాత్రమే తెలంగాణ రైసింగ్. వాస్తవంలో గురుకుల, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు హాస్పిటల్స్‌లో ఫాలింగ్. దేంట్లో రైసింగ్? అవినీతిలో రైసింగ్. అరాచకంలో రైసింగ్. అహంకారంలో లేక కబ్జాలో రైసింగ్. రూ.20 వేల కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ పెడుతున్నా అంటున్నావు. అప్పటివరకు పిల్లలు బతికుండేది ఎట్లా?. ముఖ్యమంత్రికి కనీసం చీమ కుట్టినట్టయినా లేదు. ఏనాడు కూడా ఆసుపత్రి పాలైన విద్యార్థులను పరామర్శించలేదు. ఫుట్‌బాల్ ఆడడంలో ముఖ్యమంత్రి బిజీగా ఉంటాడు. మెస్సితో ఫుట్‌బాల్ ఆడటానికి మేస్త్రి కోట్లు ఖర్చు చేస్తున్నాడు. 5 కోట్లతో స్టేడియం కట్టించుకున్నాడు. 100 కోట్లు ఖర్చుపెట్టి ఫుట్‌బాల్ ఆడడం ఎందుకు రేవంత్ రెడ్డి?. ఆ డబ్బుతో ఒక పూట కడుపునిండా అన్నం విద్యార్థులకు పెట్టలేవా?. నీ కబ్జాలకు, నీ సోకులకు, నీ కమిషన్లకు టైం సరిపోవడం లేదు.. ఇంక నువ్వు విద్యార్థులను ఎలా పట్టించుకుంటావు. 61 సార్లు ఢిల్లీకి పోవడానికి టైం ఉంది కానీ ఆసుపత్రి పాలయిన విద్యార్థులను పరామర్శించడానికి టైం లేదా.

# సారంగపల్లి సర్పంచిగా అవకాశం ఇవ్వండి సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తా

## సర్పంచ్ అభ్యర్థి బచ్చలి రాములు

**మందమర్రి డిసెంబర్13(సూర్యరేఖ)** మందమర్రి మండలం సారంగపల్లి గ్రామ సర్పంచిగా తనకు అవకాశం ఇవ్వాలని,బ్యాట్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపిస్తే గ్రామ సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తానని సర్పంచ్ అభ్యర్థి బచ్చలి రాములు అన్నారు.మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా మండలంలోని సారంగపల్లి గ్రామ పంచాయతీలో స్వతంత్ర అభ్యర్థి బచ్చలి రాములు తన ఎన్నికల ప్రచారం ముమ్మరం చేశారు.శనివారం గ్రామంలో తన మద్దతు దారులతో కలసి బారి ర్యాలీ నిర్వహించి ఇంటింటికి తిరిగి ఓటర్లను కలిసి బ్యాట్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...తాను రాజకీయాల్లోకి ప్రజలకు సేవ చేయడానికి వచ్చానని, ప్రజలకు సేవ చేయడం వల్లనే నాకు






సంతృప్తి ఉంటుందని అన్నారు.గ్రామంలోని సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కారం చేస్తూ మండలంలోనే ఉత్తమ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దుతానని, ప్రజల మన్నలను పొందుతానని అన్నారు.తాను రాజకీయం కోసం సర్పంచి గా పోటీ చేయడం లేదని ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో తాను పోటీకి దిగానని అన్నారు.గ్రామ ప్రజలు తనకు సహకారం అందించి మంచి మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. తనను ఆదరించి గెలిపిస్తే గ్రామ అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేస్తానన్నారు.గ్రామ సమగ్ర అభివృద్ధి కోసం ఈనెల 17న జరగనున్న ఎన్నికల్లో తనను ఆదరించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.అందరికీ అందుబాటులో ఉంటూ నిరంతరం ప్రజా సేవ చేస్తానని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామస్థులు ఫిరోజ్,బచ్చలి ప్రవీణ్ లతో పాటు మద్దతుదారులు గ్రామస్థులు పాల్గొన్నారు.

# పట్నంలో ఉండే ఓటర్లు తమ గ్రామానికి తల్లిరండి

**నిజాయితీ అభ్యర్థిని ఎన్నుకొని గ్రామం రుణం తీర్చుకోండి.**
**దామరగిద్ద గ్రామ ప్రజలకు నవిజ్ఞప్తి నేను మీ..కన్నిరెడ్డిని**

**దామరగిద్ద,డిసెంబర్13(సూర్యరేఖ)** ఓ పట్నం ఓటరన్నా!! పాలమూరు వలస కూలన్న!!నీకే చేతులెత్తి దండం పెడుతున్నా!!ఊరిని బాగు చేసుకునే బాధ్యత ఊరిలో ఉండే వారి కంటే నీకే ఎక్కువ ఉంది.. ఒక్కసారి ఆలోచించు.నీకై జరిగే పోరులో స్వచ్ఛందంగానువ్వు పాల్గొనకపోతే ఎలా.?గ్రామంలో జరిగే పండగలకి,పబ్బాలకి, పుట్టినరోజులకి ఇంకా అనేకసార్లు వచ్చిపోతూ ఉంటావు బంధువుల పెళ్లిళ్లు జరిగిన అప్పు చేసుకుని మరి ఇంటిలిపాది వస్తాం.కానీ ఓటూ వెయ్యడానికి నిన్ను ఒకరు తీసుకురావాలా.? ఒక్కసారి ఆలోచించుకో!! ఏడు సంవత్సరాలు నువ్వు ఏడ ఉన్నావ్ అని ఏం తిన్నావని ఎలా బతుకుతున్నావు అని ఒక్క రోజు ఒక్క పూట కూడా అడగని నాయకులు ఈరోజు మిమ్మల్ని వెతుక్కుంటూ గల్లీ గల్లీలో లక్షలు ఖర్చు పెట్టుకుని తిరుగుతున్నారు.. వాళ్లకోసం నువ్వు తప్పకుండా ఏదో ఒక బస్సులో బందీ అవ్వడమే..!! అప్పుడు నీ



ఓటుని నువ్వు స్వచ్ఛందంగా వేసే అవకాశం కోల్పోతావు!! కాబట్టి ఎంత ఖర్చైనా సరే నీ అంతట నువ్వే వచ్చి ఊరిలో నీ చుట్టూ ఉన్న వాళ్ళని తెలుసుకొని ఎవరికి ఓటేస్తే ఈఊరు బాగుపడుతుందో చర్చించి వాళ్ళందరి అభిప్రాయంతో ఏకీభవించి ఒక్కసారి సరైన వ్యక్తిని ఎన్నుకో!! అడ్డదిడ్డంగా ఉన్న ఈ ఊరిని మార్చే శక్తి నీ చేతిలోనే ఉంది..మీ కన్నిరెడ్డి కత్తెర గుర్తు..

# గెలిచిన బీఆర్ఎస్ సర్పంచ్చుల ఇండ్లపై కాంగ్రెస్ దాడిని ఖండించిన గున్నాల రంగారెడ్డి

**నాంపల్లి,హైద్రాబాద్,డిసెంబర్13(సూర్యరేఖ)** బీఆర్ఎస్ పార్టీ గుర్తుపై పోటీ చేసి గెలిచిన సర్పంచ్ అభ్యర్థుల ఇండ్లపై కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండాల మాదిరిగా మారణాయుధాలతో దాడి చేయడాన్ని తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ కార్వాన్ నియోజకవర్గం సీనియర్ నాయకులు గున్నాల రంగారెడ్డి ఖండిస్తూ ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో గున్నాల రంగారెడ్డి మాట్లాడుతూ. గెలిచిన బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థుల ఇండ్లపై కాంగ్రెస్ నాయకులు గుండాలను తలపించేలా దాడులు చేయడంపై పోలీస్ లు పక్షపాత వైఖరి చూపకుండా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభలు నిర్వహించిన మంత్రుల ప్రచారాలు చేసి,బెదిరింపులకు పాల్పడి, నాయకులూ ఓటర్లను ప్రలోభాలకు గురిచేసిన కాంగ్రెస్ కాపాడలేక పోయినారని అన్నారు. బీఆర్ఎస్ మాజీ మంత్రులు ఎమ్మెల్యేలు ప్రచారం చేయక పోయినా గ్రామాల్లో తమ హవా చూపించి సిద్దిపేట హనుమకొండ కొమురం భీం వనపర్తి రంగారెడ్డి పాలమూరు జిల్లాల్లో బీఆర్ఎస్ సత్తాచాటిదన్నారు. అధికార కాంగ్రెస్ పార్టీ మొన్న జూబ్లీహిల్ లో గెలిచి కూడా 50 శాతం పంచాయితీలు కూడా గెలవ లేదని ఎద్దేవా చేసారు. మంత్రుల ఇలాఖాలో బీఆర్ఎస్ అభ్యర్థుల హవా చూపించారని,రేవంత్ రెడ్డి సొంత జిల్లాలో బీఆర్



ఎస్ డామినేషన్ నడిచేందన్నారు. పల్లెల్లో పోటీ చేసిన ప్రతిచోటా కాంగ్రెస్ అభ్యర్థులకు బీఆర్ఎస్ అభ్యర్థులు ముచ్చెమటలు పట్టించారని అన్నారు. 5 సార్లు సీతక్క ప్రచారం చేసిన ఏటూరునాగారంలో భారీ మెజారిటీతో బీఆర్ఎస్ అభ్యర్థి శ్రీలత గెలుపు సాధించిందని అన్నారు.

## సంపాదకీయం

# భారత్ వద్దా.. విదేశాలే ముద్దా

భారతీయులకు విదేశాలపై మోజు పెరుగుతున్నది. చదువు కోసం, ఉపాధి కోసం, సమాజంలో గుర్తింపు కోసం అనేకమంది ఇతర దేశాల వైపు చూస్తున్నారు. పాశ్చాత్య దేశాల్లో ఉండటాన్ని ఓ హోదాలాగా భావిస్తున్నారు. పై కారణాల వల్లనే ఏటా లక్షల మంది భారత్‌ను వీడుతున్నారు. అయితే ప్రపంచంలోనే ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా గొప్పలు చెప్పుకొనే పాలకులు దేశంలోని యువతకు ఉపాధి చూపకపోవడమే భవిష్య భారతం తరలిపోవడానికి ప్రధాన కారణం.కొన్నేళ్లుగా లక్షల మంది భారతీయులు.. మన దేశ పౌరసత్వాన్ని వదిలేసుకుంటున్నారు. ఈ క్రమంలోనే గత 5 ఏళ్లలో ఏకంగా 9 లక్షల మంది భారతీయులు.. తమ పౌరసత్వాన్ని వదులుకున్నారని కేంద్రం.. పార్లమెంటులో వెల్లడించింది. ఇక గత 14 ఏళ్లలో ఈ సంఖ్య 20 లక్షలు దాటినట్లు వెల్లడించింది. భారత పౌరసత్వాన్ని వదిలేసి.. విదేశీ పౌరసత్వాన్ని స్వీకరిస్తున్న వారి సంఖ్య ఇటీవలి కాలంలో పెరుగుతుండటం గమనార్హం.విదేశీ వ్యవహారాల సహాయ మంత్రి కీర్తి వర్ధన్ సింగ్ రాజ్యసభకు వెల్లడించారు. గత 14 సంవత్సరాలలో ఈ సంఖ్య 20 లక్షలు దాటింది. ఇటీవల సంవత్సరాలలో విదేశీ పౌరసత్వాన్ని ఎంచుకునే భారతీయుల సంఖ్య స్థిరంగా పెరుగుతోంది. మరోవైపు, విదేశాంగ శాఖ విదేశీ ఉద్యోగాల కోసం నకిలీ ఆఫర్లకు ఆకర్షితులవుతున్న భారతీయ యువత గురించి ఆందోళన వ్యక్తం చేసింది. సోషల్ మీడియా ద్వారా మోసాలు జరుగుతున్నాయని, వాటిని నివారించడానికి ప్రభుత్వం ఇ-మైగ్రేట్ పోర్టల్‌లో నమోదు కాని ఏజెంట్ల వివరాలను పొందుపరుస్తోందని మంత్రి తెలిపారు.భారతీయ పౌరసత్వాన్ని వదులుకునే వారి సంఖ్య క్రమంగా పెరుగుతున్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. ఈ మేరకు కేంద్ర విదేశీ వ్యవహారాల సహాయ మంత్రి కీర్తి వర్ధన్ సింగ్.. గురువారం రాజ్యసభలో లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. భారత పౌరసత్వాన్ని వదిలేసుకున్న వారి గణాంకాలను పార్లమెంట్‌కు సమర్పించారు. గత 5 ఏళ్ల కాలంలో దాదాపు 9 లక్షల మంది భారతీయులు.. తమ పౌరసత్వాన్ని వదిలేసుకుని.. ఇతర దేశాల పౌరసత్వాలను తీసుకున్నట్లు కేంద్రమంత్రి కీర్తి వర్ధన్ సింగ్ వెల్లడించారు.కేంద్రం వెల్లడించిన గణాంకాల ప్రకారం.. 2011 నుంచి 2024 వరకు.. గత 14 సంవత్సరాల్లో 20 లక్షలకు పైగా భారతీయులు తమ పౌరసత్వాన్ని వదులుకున్నారని తెలుస్తోంది. భారత పౌరసత్వాన్ని వదులుకునే వ్యక్తులకు సంబంధించి.. వార్షిక రికార్డులను కేంద్ర ప్రభుత్వం భద్రపరుస్తుందని కేంద్రమంత్రి కీర్తి వర్ధన్ సింగ్ తెలిపారు. 2011-2019 మధ్య కాలంలో 11,89,194 మంది భారత పౌరసత్వాన్ని వదులుకున్నారని పేర్కొన్నారు.ఇటీవలి సంవత్సరాల్లో వేరే దేశాలకు చెందిన పౌరసత్వాలను తీసుకుంటున్న భారతీయుల సంఖ్య నిలకడగా పెరుగుతూ వస్తోందని కేంద్రమంత్రి తెలిపారు. ఏటా ఈ పౌరసత్వాలు వదిలేసుకుంటున్న వారి సంఖ్య పెరుగుతున్నట్లు ఈ గణాంకాల్లో స్పష్టంగా తెలుస్తోంది. ఉదాహరణకు.. 2024లో 2,06,378 మంది.. 2022లో 2,25,620 మంది పౌరసత్వాన్ని వదులుకున్నారు.విదేశాల్లో ఉద్యోగాలు చేయాలనుకునే భారతీయ యువత నకిలీ గల్ఫ్ ఉద్యోగ ఆఫర్ల బారిన పడుతూ అక్రమ రవాణా నెట్‌వర్క్‌ల ద్వారా మోసపోతున్నారని విదేశాంగ శాఖ మంత్రి కీర్తి వర్ధన్ సింగ్ ఈ సందర్భంగా పార్లమెంటుకు తెలిపారు. సోషల్ మీడియాలో వైరల్ అయ్యే జాబ్ ఆఫర్లను నమ్మి చాలా మంది మోసాలకు గురి అవుతున్నారని కేంద్రమంత్రి పేర్కొన్నారు. ఇలాంటి మోసాలను నివారించడానికి.. కేంద్ర విదేశాంగ శాఖ సోషల్ మీడియా ద్వారా దేశ ప్రజలకు అవగాహన కార్యక్రమాలు కల్పిస్తోందని తెలిపారు.అదే సమయంలో రిజిస్టర్ కాని ఏజెంట్లపై కేంద్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటోందని మంత్రి కీర్తి వర్ధన్ సింగ్ వెల్లడించారు. 2025 అక్టోబర్ నాటికి 3,505 నమోదు కాని ఏజెంట్ల వివరాలను.. ఈ-మైగ్రేట్ పోర్టల్‌లో పొందుపరిచినట్లు స్పష్టం చేశారు.భారతీయులు ఎక్కువగా విదేశాలకు ఎందుకు వెళ్తున్నారనే అంశంపై 'టైమ్స్ ఆఫ్ ఇండియా' 2023లో సర్వే చేసింది. ఆ సర్వే ప్రకారం.. విదేశాల్లో 8 గంటలే పని చేయాలన్న నిబంధనను కచ్చితంగా అమలుచేయడం, ఎక్కువ గంటలు పనిచేస్తే అందుకు నగదు చెల్లింపులు, తక్కువ ట్రాఫిక్, తక్కువ గాలి కాలుష్యం, అవినీతి తక్కువగా ఉండటం తదితర కారణాలను సర్వేలో పాల్గొన్నవారు చెప్పారు. అదే సమయంలో భారత్‌లో ప్రభుత్వాలు రాజకీయ నాయకుల నిర్ణయాలపై నడవటం.. కులం, మతం, ప్రాంతం ప్రాతిపదికన అభివృద్ధికి విరోధం కలిగించడం.. అవినీతి, లంచం తదితర కారణాల వల్ల విదేశాల బాట పడుతున్నట్టు మరి కొంతమంది చెప్పుకొచ్చారు.ఉపాధి అవకాశాలు లేకపోవడం కూడా మరో కారణం. 'సెంటర్ ఫర్ మానిటర్ ఇన్ ఇండియన్ ఎకానమీ-2022' నివేదిక ప్రకారం.. ఆ ఏడాది మొదటి 9 నెలల నిరుద్యోగ రేటు 7 శాతంగా ఉంటే డిసెంబర్‌లో 8.3 శాతానికి పెరిగింది. అర్బన్ నిరుద్యోగ రేటు 10.9 శాతంగా ఉండటం గమనార్హం. పత్రికా స్వేచ్ఛ లేకపోవడం, పెద్దనోట్ల రద్దు, జీఎస్టీ అమలుతో ఆర్థికవ్యవస్థ మందగమనం కూడా వలసలకు కారణాలే. ఎంతో ప్రతిభ ఉన్నవారు వలసలు పోవడం వల్ల మన దేశం భారీగా నష్టపోతున్నది. నాణ్యమైన విద్య, ఉపాధి, ఉద్యోగాలను కల్పించి ప్రజల జీవన ప్రమాణాలను పెంచి వలసలను తగ్గించాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దీనిపై దృష్టిసారించాలి.

# రెండోవ విడత పంచాయితీ ఎన్నికలకు భారీ బందోబస్తు

**శాంతియుత ఎన్నికల నిర్వహణే లక్ష్యం..**

**రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**



**మంచిర్యాల,డిసెంబర్13(సూర్యరేఖ)** రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాలజోన్ లలో రెండో విడుత గ్రామపంచాయతీ ఎన్నికలు ఫ్రీఅండ్ ఫేర్ ఎన్నికల నిర్వహణ లక్ష్యంగా పోలీస్ శాఖ పటిష్ట బందోబస్తు నిర్వహించడం జరిగిందని ఎవరైనా శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా హెచ్చరించారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి పెద్దపల్లి జోన్ పరిధిలో రెండోవ విడుత పాలకుర్తి అంతర్గం జూలపల్లి, ధర్మారం04 మండలాలలో 73... గ్రామపంచాయతీలు,97 పోలింగ్ కేంద్రాలలో 684..పోలింగ్ లొకేషన్స్ మంచిర్యాల జోన్ పరిధిలో బెల్లంపల్లి కన్నేపల్లి భీమిని,తాండూర్, నేన్నెల కాసిపేట్ వేమనపల్లి 07మండలాలలో. 114. గ్రామపంచాయతీలు 112..పోలింగ్ కేంద్రాలలో 724 పోలింగ్ లొకేషన్స్ మొత్తం రామగుండంరామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో 1680... మొత్తం పోలింగ్ కేంద్రాలలో సాధారణ పోలింగ్ కేంద్రాలు-1161,క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు. 519 కలవని తెలిపారు. -రెండో విడుత గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లు.. డీసీపీ 02,ఏసీపీ 07,సీఐలు?30, ఎస్ఐలు 95, ఏఎస్ఐలు/హెడ్ కానిస్టేబుళు270, కానిస్టేబుళ్లు 520, హోంగార్డు లు 240, ఆర్మడ్ సిబ్బంది 190, క్యుఆర్ టిటీమ్స్ 32,రూట్ మొబైల్ పార్టీలు 62, మిగతా సిబ్బంది,సుమారు 200, మొత్తంగా సుమారు 1700 మంది పోలీస్ మరియు భద్రతా సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది. కమిషనరేట్ పరిధిలో రెండో విడుత గ్రామ పంచాయతీ ఎన్నికలకు అవసరమైన బందోబస్తు ఏర్పాట్లు పూర్తి చేశాం. ఎక్కడ కూడా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా ముందస్తు చర్యలు తీసుకున్నాం. అనుమానిత వ్యక్తులను బైండోవర్ చేశాం..చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేసి భద్రత కట్టుదిట్టం చేశాం.ఎక్కడైనా ఇబ్బందులు ఏర్పడితే స్థానిక పోలీస్,డయల్ 100కు సమాచారం ఇవ్వాలి. ప్రజలు ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకోవాలని సీపీ తెలిపారు. పోలీస్ సిబ్బందితో రూట్ మొబైల్స్,స్ట్రైకింగ్ ఫోర్స్, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ ఏర్పాటు చేసి ఎన్నికల ప్రక్రియను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా పటిష్టమైన చర్యలు చేపట్టినట్లు తెలిపారు. కమిషనరేట్ లో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించుటకు క్రిటికల్ పోలింగ్ గ్రామాలలో ఫ్లాగ్ మార్చ్‌లు నిర్వహించి ఎన్నికలపై ప్రజల్లో భరోసా కల్పించడం జరిగిందని సీపీ అన్నారు.

# ఉప్పల్ ఓల్డ్ విలేజ్ లో రూ.60 లక్షలతో సీసీ రోడ్ నిర్మాణ పనులను ఏవేక్షించిన ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్





**రెడ్డిఉప్పల్,డిసెంబర్13(సూర్యరేఖ)**ఉప్పల్ లోని ఓల్డ్ విలేజ్(భరత్ నగర్)లో రూ.60 లక్షలతో సీసీ రోడ్డు పనులను శుక్రవారం కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి పరిశీలించారు.ఇటీవలనే కార్పొరేటర్ కాలనీల్లో పర్యటించిన సందర్భంగా సీసీ రోడ్డు,డ్రైనేజీ పనులను చేయిస్తానని హామీ ఇచ్చిన విషయం తెలిసిందే.కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి,ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి,ఏ.ఈ.రాజ్ కుమార్ తో కలిసి ఓల్డ్ విలేజ్ భరత్ నగర్ లోని మాల్ మైసమ్మ ఆలయం ఏరియాలో జరుగుతున్న పనులను పరిశీలించి సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. త్వరలోనే ఉప్పల్ ఓల్డ్ విలేజ్ భారత్ నగర్ లో పెండింగ్‌లో ఉన్న ఒపెన్ డ్రైనేజీ,సీసీ రోడ్డు నిర్మాణ పనులను కూడా చేపట్టాలని అధికారులకు సూచించారు.త్వరలోనే పెండింగ్లో ఉన్న ఓపెన్ డ్రైన్,సిసిరోడ్డునిర్మాణ పనులను త్వరలోనే ప్రారంభిస్తామని అధికారులు కార్పొరేటర్ కు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పోగుల నర్సింహరెడ్డి పోగుల సత్తిరెడ్డి,మహంకాళి రాజు సల్లాప్రభాకర్ రెడ్డి,ఈగ శ్రీధర్,రంగుల శేఖర్ ముదిరాజ్,కాయల సుధాకర్,కాయల యాదయ్య తైసీన్,బచ్చ రామ్,తోట రాంచందర్ గణేష్ శ్రీకాంత్,శ్రీధర్ రెడ్డి,రవి తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మిగూడ ప్రత్యేక డివిజన్ గా ఏర్పాటు చేయాలి

**స్థానిక నాయకులు**




**రాజేంద్రనగర్,డిసెంబర్13(సూర్యరేఖ)** :రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో లక్ష్మిగూడను ప్రత్యేక డివిజన్ గా ఏర్పాటు చేయాలని స్థానిక నాయకులు రాజేంద్రనగర్ సర్కిల్ అధికారులను కోరారు.ఈ మేరకు శనివారం సర్కిల్ కార్యాలయంలో వినతిపత్రాన్నిఅందజేశారు.ఈ సందరరేగా జీహెచ్ఎంసీ డీలిమిటేషన్‌లో భాగంగా మైలార్ దేవ్ పల్లి డివిజన్ ను రెండుగా విడదీసి కాటేదాన్ మైలార్ దేవ్‌పల్లి డివిజన్లుగా మార్చారని అన్నారు.అయితే కాటేదాన్ డివిజన్లో మైలార్ దేవ్ పల్లి మొత్తం పూర్తి గ్రామం,బస్తీలను కలిపారని,మైలార్ దేవ్ పల్లి పేరుతో 117వ డివిజన్ లక్ష్మీగూడలో ఉన్న ప్రాంతాలు అన్నిటిని కలిపారని వివరించారు.లక్ష్మీగూడ రెవెన్యూ ఏరియా పెద్దదని,కావున లక్ష్మిగూడ పేరుతో డివిజన్ ఏర్పాటు చేయాలని అన్నారు.దీంతో పాటు మైలార్ దేవ్ పల్లి ఏరియా మొత్తం కాటేదాన్ డివిజన్ గా పేరు మార్చారని మైలార్ దేవ్ పల్లి డివిజన్ గా మార్చాలని వినతిపత్రం అందించడం జరిగిందన్నారు.అలాగే 117 డివిజన్ ను బండ్లగూడ కల్సా ప్రాంతంలో కలపడంతో ఇద్దరు ఎమ్మెల్యేలు,ఇద్దరు ఎంపీలు భాగస్తులు అవుతారని అన్నారు.ఇద్దరి మధ్య ఈ ప్రాంతం అభివృద్ధి చెందకపోవచ్చని,కేవలం రాజేంద్రనగర్ సర్కిల్ పరిధి వరకే ఉంచాలని కోరామన్నారు.ఈ మేరకు పరిశీలించడం జరుగుతుందని అధికారులు తెలిపారని వివరించారు.ఈ కార్యక్రమంలో అడికే మహేందర్,కుర్మా అంబదాస్ రెడ్డి,మహేందర్ సింగ్,ఠాకూర్,సోమశేఖర్ పాటిల్ తదితరులు పాల్గొన్నారు.

## అంబటిస్ ఫ్యామిలీ సౌజన్యంతో నేడు స్పెక్ట్రమ్ ఫ్యామిలీ క్లినిక్ ప్రారంభోత్సవం




**నాంపల్లి,హైద్రాబాద్,డిసెంబర్13(సూర్యరేఖ)** గుడిమల్కాపూర్ లోని శారదానగర్ కాలనీ ప్రాంతంలోగల రమేష్ మెడికల్స్ పక్కన అంబటిస్ ఫ్యామిలీ మరియు రమేష్ మెడికల్స్ టీమ్ సౌజన్యంతో 14వ తేదీ డిసెంబర్ 2025,ఆదివారం ఉదయం 9గంటలకు స్పెక్ట్రమ్ ఫ్యామిలీ క్లినిక్ ప్రారంభిస్తున్నట్టు అంబటిస్ ఫ్యామిలీ పేర్కొన్నారు.మా ఈ ప్రయాణంలో కొత్త అధ్యాయాన్ని ప్రకటించినందుకు అంబటిస్ కుటుంబం థ్రిల్గా ఉందన్నారు.స్పెక్ట్రమ్ ఫ్యామిలీ క్లినిక్ ప్రారంభోత్సవానికి మా వినియోగదారులను శ్రేయోభిలాషులను మా యొక్క ఈ మైల్స్టోన్ గ్రాండ్ ఓపెనింగ్ సెర్మనీకి మాతో చేరాలని సాదరంగా ఆహ్వానిస్తున్నామన్నారు.ఈ సందర్భంగా అంబటిస్ ఫ్యామిలీ మాట్లాడుతూ...గత 27 సంవత్సరాలుగా రమేష్ మెడికల్స్ ప్రజల ఆరోగ్య సంరక్షణలో విశ్వసనీయమైన పేరు,ప్రేమ మరియు శ్రద్ధతో మా కమ్యూనిటీకి సేవ చేస్తోందన్నారు.ఈ రోజు మీకు,మీ ప్రియమైన వారికి సమగ్రమైన ఆరోగ్య సంరక్షణ సేవలను అందించడానికి అంకితమైన మా కుటుంబం యొక్క కొత్త అధ్యయమైన స్పెక్ట్రమ్ ఫ్యామిలీ క్లినిక్ని పరిచయం చేయడానికి మేము సంతోషిస్తున్నామని అన్నారు.

## నస్కల్ లో అయ్యప్ప స్వాముల సన్నిధానం ఏర్పాటు



**నిజాంపేటడిసెంబర్13(సూర్య రేఖ)** మండల పరిధిలోని నస్కల్ గ్రామంలో శనివారం అయ్యప్ప స్వాముల ఆధ్వర్యంలో సన్నిధానం కోసం షెడ్డును ఏర్పాటు చేసుకున్నారు. మాలాధారణ చేసిన స్వాములకు నిత్యం అయ్యప్ప స్వామివారికి పూజలు అందించేందుకు ఈ సన్నిధానాన్ని ఏర్పాటు చేసినట్లు అయ్యప్ప స్వాములు తెలిపారు.ఇదే సంకల్పంతో గ్రామంలో ప్రతి సంవత్సరం కార్తీక మాసంలో అయ్యప్ప స్వామి మాలధారణ పెరిగేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప గురు స్వామి భీమ్,ఎర్రగౌడ్, మాజీ ఎంపీపీ దేశెట్టిసిద్ధ రాములు, సంతోష్ గౌడ్, అరవింద్ గౌడ్, కన్నె స్వాములు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్న

**డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహమ్మద్ రఫీక్**

**మతసామరస్యానికి ప్రతీకగా నిలిచిన మైనార్టీ నేత మహమ్మద్ రఫీక్**



**ఉప్పల్,డిసెంబర్13(సూర్యరేఖ)** రామంతపూర్ ఇందిరానగర్ కాలనీలో అయ్యప్ప స్వాములు శ్రీనుస్వామి,సాయి స్వామి,సుదర్శన్ స్వామి,హరి స్వామి,ధర్మారావు స్వామి,రాంబాబు స్వామి తదితర స్వాముల ఇరుముడి కార్యక్రమం జరిగింది.కార్యక్రమంలో రామంతపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మొహమ్మద్ రఫీక్,గంగపుత్ర భాస్కర్,పైల ఆదినారాయణగౌడ్,సూరి,స్వామి, మధు తదితరులు పాల్గొన్నారు. శబరిమలకు వెళ్లే అయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్నారు.మైనార్టీ నాయకులు,రామంతపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహమ్మద్ రఫీక్ అయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమంలో పాల్గొని మతసామరస్యానికి ప్రతీకగా నిలిచారు. శబరిమలై వెళ్లే అయ్యప్ప స్వాములకు సొంత ఖర్చులతో అవసరమైన ఏర్పాట్లు చేశారు. అంతేకాకుండా గత పదిహేను రోజుల క్రితం గాంధీనగర్ కమ్యూనిటీ హాల్లో దాదాపు 500 మంది అయ్యప్ప స్వాములకు భిక్ష ఏర్పాటు చేసి ఆదర్శంగా నిలిచారు.

## ఆర్థిక స్తోమత లేనివారికి అండగా నిలుస్తున్న కొల్లూరి అర్జున్

**అభినందించిన తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం అధ్యక్షుడు కుమ్మరి లక్ష్మీనారాయణ**





**రాజేంద్రనగర్,డిసెంబర్ 13 (సూర్యరేఖ) :** ఆర్థిక స్తోమత లేనివారికి తమ వంతుగా సహాయ సహకారాలు అందిస్తామని తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం అధ్యక్షుడు కుమ్మరి లక్ష్మీనారాయణ అన్నారు.ఈ మేరకు చొరవ చూపుతున్న హైదరాబాద్ జిల్లా యూత్ అధ్యక్షులు కొల్లూరి అర్జున్ ను అభినందించారు.ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ.. తమ స్వంత డబ్బులతో ఎలక్ట్రికల్ కొల్లాపూర్, నాగర్ కర్నూల్ సూగురి అరవింద్ ఉచి తంగా అందజేశారన్నారు.ఇంతకు ముందు కూడా కొందరికీ ఇదేవిధంగా ఎలక్ట్రికల్ లు అందజేశారన్నారు. ఇకముందు కూడా ఆర్థికంగా స్తామత లేనివారికి ఇదే విధంగా వారికి అవసరమైన పనిముట్లు అందచేస్తానని కొల్లూరి అర్జున్ వివరించారు.ఈ కార్యక్రమంలో ఉద్యోగుల విభాగం అధ్య క్షులు శామ్ కుమార్,ఆర్కే పాట్ మేకర్ రమేష్,మాధుగుల అరుణ్, శాలి వాహన రమేష్,రూపేష్ కుమార్,ప్రమోద్ నాగుల తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా ప్రారంభమైన బొడ్డురాయి నాభి శిల ద్వితీయ వార్షికోత్సవ వేడుకలు





**నాంపల్లి,హైద్రాబాద్,డిసెంబర్13(సూర్యరేఖ)** హైదరాబాద్ కు తలమానికమైన కార్వాన్,తాళ్లగడ్డ రాజలింగయ్య కబ్బడ్డి స్టేడియం ప్రాంతంలో భక్తుల పూజలందుకొంటున్న శ్రీబొడ్డురాయి నాభి శిల ద్వితీయ వార్షికోత్సవాలు తాళ్ళగడ్డ యువజన సంఘం ప్రతినిధుల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా ప్రారంభమైనాయి.గ్రామ పురోహితులు శ్రీఅవదూత శర్మ,శ్రీహరిహర శర్మ పంతులు వంశపారంపర్య ధర్మకర్తల ఆధ్వర్యంలో శనివారం స్వస్తిశ్రీ చాంద్రమాన శ్రీవిశ్వావసునామ సంవత్సర మార్గశిర బహుళ నవమి,దశమి రోజున ఉదయం గణపతి పూజ,పుణ్యాహవాచనం,అఖండ దీపారాధన,కంకణం దీక్షాధారణ,ప్రధాన కలశం వాస్తు యోగిని క్షేత్రపాలక అగ్నిప్రతిష‘, చండీ హెూమం కుంభాభిషేకం పూరాహుతి నీరాజనము మంత్రపుష్పము ఇత్యాది కార్యక్రమాలు ఘనంగా నిర్వహించి తీర్థప్రసాద వితరణతో పాటు సాయంత్రం అన్నప్రసాద వితరణ జరిపించారు.

**-నేడు బొడ్డు రాయి బోనాల మహెూత్సవ వేడుకలు..**

నేడు ఆదివారం ఉదయం బొడ్డు రాయికి బోనాల ఉత్సవం జరుపడం జరుగుతోందని తాళ్ళగడ్డ యువజన సంఘం ప్రతినిధులు తెలిపారు.కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదములు స్వీకరించి,ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేయవలసిందిగా తాళ్ళగడ్డ యువజన సంఘం ప్రతినిధులు మనవి చేయుచున్నామన్నారు. ప్రత్యేక విన్నపం..భక్తులు వస్తురూపంలో గానీ,ధనం రూపంలో గానీ విరాళములు ఇవ్వగలరని సంఘం ప్రతినిధులు మనవిచేసారు.

## పోలింగ్ కేంద్రాలకు సెల్ ఫోన్లు అనుమతి లేదు..

**ఎస్సై రాజేష్**




**నిజాంపేట,డిసెంబర్13 (సూర్యరేఖ)** నిజాంపేట మండలంలో నేడు జరిగే రెండవ విడత స్థానిక గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా పోలింగ్ స్టేషన్లకు ఓటు వేసేందుకు వచ్చే ఓటర్లు మొబైల్ ఫోన్లు తీసుకురావద్దని ఎస్సై రాజేష్ కోరారు.మొబైల్ ఫోన్లను ఇళ్లలోనే ఉంచి వచ్చి ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు.ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు ప్రతి ఒక్కరూ పోలీసు శాఖకు సహకరించాలని ఆయన సూచించారు.ఎన్నికలకు కోడును ఉల్లంఘించిన ఎవరైనా ఎన్నికలలో ఆటంకం కలిగించిన అట్టి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేస్తామని తెలిపారు.

## ఆశీర్వదించి గెలిపించండి గ్రామాన్ని అభివృద్ధి చేస్తా..

**నాయిని జలాల్పూర్ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి దేవి సింగ్..**



**కొల్చారం,డిసెంబర్13(సూర్యరేఖ)** స్థానిక సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో మెదక్ జిల్లా లోని కొల్చారం మండలం నాయిని జలాల్పూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి లంబాడి దేవి సింగ్ ను గెలిపించాలని బ్యాట్ గుర్తుకే మన ఓటు అనుకుంటూ గ్రామ ప్రజలంతా బ్రహ్మరథం పట్టారు.కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు గెలుపుకు నిదర్శనమని ప్రజలంతా భావించి కాంగ్రెస్ సర్పంచ్ ని భారీ మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ కార్యకర్తలు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నాయిని వెంకట నరసింహులు,నాయిని చిన్న రాయన్న దాసు రాములు,బోండ్ల శంకరయ్య,గొల్ల పాండరి కొప్పుల యేసు రాజు ,మన్నె నాగరాజు లంబాడి పూల్ సింగ్, గొల్ల కుమారస్వామి మాల కిష్టయ్య,బైండ్ల రాజు గంగ స్వామి పోటీలో ఉన్న వార్డు మెంబర్లు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎరుకల బస్తీ మసీదు రోడ్డును త్వరలో వేయిస్తాం:

**కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్**



**ఉప్పల్,డిసెంబర్13 (సూర్యరేఖ)** నాచారం ఎరుకల బస్తీలో మసీదు రోడ్డు పూర్తిగా గుంతలుగా మారి అధ్వానంగా తయారైందని వచ్చే రంజాన్ పండుగ వరకు సిమెంట్ రోడ్లు వేయాలని జామియా మసీదు నూతన అధ్యక్షులు సయ్యద్ సయీద్ నాచారం డివిజన్ కార్పొరేటర్ కు వినతి పత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించిన కార్పొరేటర్ త్వరలోనే మసీదు రోడ్డు వేయిస్తామని హామీ ఇవ్వడం జరిగింది.రోడ్డు వేయడమే కాకుండా డివిజన్లోని అన్ని మసీదుల వద్ద రంజాన్ వరకు అవసరమైన ఏర్పాట్లు చేరినట్లు ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో మహమ్మద్ జమీల్ అహ్మద్, సయ్యద్ తాహెర్ మహమ్మద్,ఫరూక్ మహమ్మద్, యూసుఫ్ షేక్ మహబూబ్ మహమ్మద్,జమీల్ అహ్మద్ మహమ్మద్,కామిల్ సయ్యద్, లతీఫ్ బిఆర్ఎస్ నాయకులు సాయిజెన్ శేఖర్,తదితరులు పాల్గొన్నారు.

# పిహెచ్ డి పట్టా పొందిన గణిత శాస్త్ర అధ్యాపకురాలు స్వప్న టంగుటూరి






**ఉప్పల్,డిసెంబర్13 (సూర్యరేఖ)**ఉప్పల్ లిటిల్ ఫ్లవర్ డిగ్రీ కళాశాలలో గణితశాస్త్ర అధ్యాపకురాలిగా పనిచేస్తున్న స్వప్న టంగుటూరికి చైతన్య (డీమ్డ్ టుబీ)యూనివర్సిటీ గణితశాస్త్రంలో పీహెచ్‌డీని ప్రదానం చేసింది.పీహెచ్ డీ పట్టా పొందిన ఆమె"కంబైన్డ్ ఎఫెక్ట్స్ ఆఫ్ థర్మల్ అండ్ సొల్యూటల్ ఆన్ మైక్రోపోలార్ ఫ్లూయిడ్ అలాంగ్ ఏస్ట్రెచ్డ్ సరేసే" అనే పరిశోధనా పత్రాన్ని డా.ఎం.సుందర్ రామ్ పర్యవేక్షణలో సమర్పించారు.పీహెచ్‌డీ పట్టా లభించడం ఆమె అంకితభావం,పరిశోధన మరియు బోధనా రంగాలలో ఆమె సాధించిన ముఖ్యమైన విద్యా విజయాన్ని ప్రతిబింబిస్తుంది.పరిశోధనలో పీహెచ్ డీ పట్టా సాధించిన స్వప్న టంగుటూరిని తోటి మిత్ర బృందం,లిటిల్ ఫ్లవర్ డిగ్రీ కళాశాల అధ్యాపక బృందం అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా స్వప్న టంగుటూరి మాట్లాడుతూ.. తాను చేసిన పరిశోధనకు తగిన ఫలితం లభించిందని సంతోషంగా ఉందని వెల్లడించారు. శ్రమిస్తే ఏదైనా సాధించవచ్చని ఈ సందర్భంగా ఆమె తెలిపారు.

## తిరుమల వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్





**రాజేంద్రనగర్,డిసెంబర్13(సూర్యరేఖ)** కలియుగ ప్రత్యక్ష దైవమైన తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామిని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు.శనివారం వీఐపీ విరామ సమయంలో స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు.అనంతరం ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ కుటుంబ సభ్యులను రంగనాయకుల మండపంలో వేద పండితులు ఆశీర్వదించగా ఆలయ అధికారులు పట్టు వస్త్రంతో సత్కరించి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ...వేంకటేశ్వరుడి కృపా కటాక్షాలతో నాలుగుసార్లుగా ఎమ్మెల్యేగా గెలుపొందానని తెలిపారు. నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని ఆ ఏడుకొండల స్వామిని కోరుకున్నానని వెల్లడించారు.

## గ్రేటర్ ఎన్నికల్లో గులాబీ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా పనిచేయాలి..

**ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**

**ఉప్పల్ డివిజన్ లో పార్టీ బలోపేతానికి ఎమ్మెల్యే దిశానిర్దేశం..**



**ఉప్పల్,డిసెంబర్13(సూర్యరేఖ)** గ్రేటర్ ఎన్నికల్లో గులాబీ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా పనిచేయాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి బీఆర్ఎస్ నేతలకు పిలుపుఇచ్చారు. శనివారం ఉప్పల్ లో పార్టీ సీనియర్ నాయకులు పూడూరి జితేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది.ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఉప్పల్ డివిజన్ లో బీఆర్ఎస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని,నిత్యం ప్రజల్లో ఉండాలని నేతలకు దిశానిర్దేశం చేశారు.బీఆర్ఎస్ పార్టీకి ఉప్పల్ కంచుకోట అని,నేతలంతా కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు.పార్టీ కోసం పనిచేసే నాయకులకు పార్టీలో సముచిత స్థానం లభిస్తుందని పేర్కొన్నారు. నాయకులు కార్యకర్తలు అంతా ఐక్యంగా నిలిచి ఉప్పల్ లో బిఆర్ఎస్ పార్టీ సత్తా చూపాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఉప్పల్ డివిజన్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, ముఖ్యకార్యకర్తలు పాల్గొన్నారు.

# అయ్యప్పస్వామి పడిపూజలో మిత్ర కృష ప్రత్యేక పూజలు



**నాంపల్లి,హైద్రాబాద్,డిసెంబర్13(సూర్యరేఖ)** జియాగూడ సాయిదుర్గానగర్ లో బి.మురళీధర్ స్వామి నివాసంలో వారి తనయులు ప్రదీప్ స్వామి,సందీప్ స్వామిలు రామ్ మోహన్ గురు స్వామి చేతుల మీదుగా అయ్యప్పస్వామి పడిపూజ వైభవంగా నిర్వహించారు.అయ్యప్పస్వామికి పంచామృతా అభిషేకాలు పసుపు కుంకుమ చందన అభిషేకాలతో పాటు అష్టోత్తరం,మహా మంగళ హారతి చేపటి18 మెట్లకు పూజ చేసి పడి వెలిగించారు.ఈ మహాపడి పూజ కార్యక్రమములో ప్రత్యేక ఆహ్వానితులుగా ప్రముఖ సంఘ సేవకులు ఉమ్మడి రాష్ట్ర ఎస్సి సేల్ మాజీ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆయిందాల కృష (మిత్రకృష)పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తి పారవస్యంతో తన్మయత్వం మునిగి పోయారు.శభరిగిరిశుడికి నైవేద్యం సమర్పించారు. ఈ అయ్యప్ప స్వామి పడిపూజ మహెూత్సవ కార్యక్రమంలో స్వాములతో పాటు టి.నర్సింగ్ రావు, నీతికార్ రాము,శశికాంత్ రావు,రవిందర్ ప్రేమ్ రమేష్,దర్శన్ కుమార్ తదితరులు పాల్గొని స్వామి సేవలో తరించడం జరిగింది. మాలదరులకు సివిల్ స్వాములకు భిక్ష ప్రసాదాలు వితరణ చేశారు.

# గ్రామ పంచాయతీ రెండో విడత ఎన్నికల పోలింగ్ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి





**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్**

**మెదక్,డిసెంబర్13(సూర్యరేఖ)** జిల్లా కేంద్రంలోని బాలుర జూనియర్ కాలేజ్ గ్రౌండ్ ప్రాంగణంలో 14వ తేదీన జరుగనున్న పోలింగ్ నిర్వహణకు పంపిణీ చేస్తున్న మెటీరియల్ పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...జిల్లాలో రెండో విడత జరుగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఓటర్లు తమ హక్కు వినియోగించుకోవడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు.పోలింగ్ కేంద్రాల్లో వయో వృద్ధులు,దివ్యాన్గుల కొరకు వీల్ చైర్లు అందుబాటులో ఉంచాలని సంక్షేమ అధికారికి సూచించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలలో మెటీరియల్ తీసుకున్న పిఓ,ఓపిఓలు మెటీరియల్ జాగ్రత్తగా పరిశీలించాలని,ఏదేని కొరత ఉన్నట్లు గమనిస్తే తక్షణమే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కరించుకోవాలని సూచించారు. శనివారం సాయంత్రం వరకు కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు చేరుకుని 14వ తేదీన పోలింగ్ నిర్వహణకు ఓటింగ్ కంపార్ట్ మెంట్ వంటి అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. ఉదయం 7గంటలకు పోలింగ్ ప్రారంభమై మధ్యాహ్నం వంటి గంటకు పూర్తి అవుతుందని, తదుపరి 2 గంటల నుండి లెక్కింపు ప్రారంభించాలన్నారు. లెక్కింపు పూర్తి అయిన తదుపరి సాధారణ పరిశీలకుల అనుమతితో గెలుపొందిన అభ్యర్థులను ప్రకటించాలని స్పష్టం చేశారు. పీ.ఓలు,ఓ.పీ.ఓలు అందరు హాజరయ్యారా లేదా అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. హాజరు కానీ సిబ్బంది వివరాలు అందచేయాలని, తదుపరి వారిపై ఎన్నికల సంగం మార్గదర్శకాల మేరకు తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం పిఓలు, ఓపిఓలతో మొత్తం మెటీరియల్ తీసుకున్నారా పరిశీలించారా,అన్ని సక్రమంగా ఉన్నాయా లేదా పరిశీలించి ఏమైనా లోటుపాట్లు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు.పోలింగ్ నిర్వహణ తదుపరి ఓట్లు లెక్కింపులో ఎలాంటి పొరపాటుకు అవకాశం లేకుండా ఎన్నికల సంగం మార్గదర్శకాలు మేరకు అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు.పోలింగ్ సామాగ్రి తరలింపును రూటు అధికారులు పర్యవేక్షణతో పాటు పటిష్టమైన పోలీసు బందోబస్తు ఉంటుందని తెలిపారు.ప్రతి ఓటరు నిష్పక్షపాతంగా, స్వేఛగా తమ ఓటు హక్కును వినియోగించాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి భుజంగరావు,తాహసిల్దార్ లక్ష్మణ్ బాబు, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ లో బీఆరెస్ కు బిగ్ షాక్





**కాంగ్రెస్ పార్టీలో చేరిన ఉప్పల్ నూర్ భాషా దూదేకుల సంఘం నేతలు..**

**కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన పరమేశ్వర్ రెడ్డి**

**ఉప్పల్ డిసెంబర్13(సూర్యరేఖ)** ఉప్పల్ నియోజకవర్గంలో ఉప్పల్ నూర్ భాషాదూదేకుల సంఘం నేతలు కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.పార్టీలో చేరిన వారిలో అల్లా భాషా,జానయ్య,నాయప్ప రసూల్,రామ్ రెడ్డి,నడిపి రోశయ్య,కాసిం వల్లి,నాగూర్ భాషా,పీరంభి శిరయ్య సిద్దయ్య నడిపి సిద్దయ్య,ఉస్సని,చిన్న మౌలయ్య రోశయ్య నాయబ్ రసూల్,పెద్ద సిద్దయ్య చింతలయ్య కాసిం సిద్దయ్య,పెద్ద పీరయ్య మల్లికార్జున్,చిన్న పీరయ్య పకీరయ్య, భవాని రాజు శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవతో ఉప్పల్ నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు ఆయన వెల్లడించారు. నియోజకవర్గంలోని అన్ని కుల సంఘాలకు కమిటీ హాల్ ల నిర్మాణాలకు ముఖ్య మంత్రి సారధ్యంలో నిధులు మంజూరు చేసి నిర్మాణాలు చేపడుతున్న నేపథ్యంలో పార్టీలకు అతీతంగా కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని కులాల వారికి సముచిత స్థానం కల్పిస్తుందని నమ్మకంతో పార్టీలో చేరినట్లు తెలిపారు.

# రెండో విడత ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధం

**మండలంలో 14 గ్రామపంచాయతీలో ఎన్నికలు..**

**ప్రతి ఒక్కరూ ఎన్నికల అధికారులకు సహకరించాలి..**

**ఎన్నికల స్పెషల్ అధికారి విజయ**






**నిజాంపేట,డిసెంబర్13(సూర్య రేఖ)** మండల వ్యాప్తంగా రెండో విడత ఎన్నికల సందర్భంగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి ఎన్నికల నిర్వహణకు మెటీరియల్ పంపిణీ చేస్తున్నామని ఎన్నికల స్పెషల్ అధికారి విజయ తెలిపారు.ఈ సందరగా ఆమె మాట్లాడుతూ...మండలంలో 16 గ్రామపంచాయతీలు ఉన్నాయి.ఈ నేపథ్యంలో రెండు గ్రామాలు ఏకగ్రీవం కాగా14 గ్రామపంచాయతీలో ఎలక్షన్లు నిర్వహిస్తున్నామన్నారు. ఎన్నికల అధికారులు ఎన్నికల సామాగ్రితో గ్రామపంచాయతీలకు చేరుకోవడం జరిగింది.ఈ ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణంలో జరిగేలా అధికారులు చూడాలని,ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రతిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు.ప్రతి ఒక్క ఓటర్ నిష్పక్షపాతకంగా,స్వేఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆమె సూచించారు.ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ శ్రీనివాస్,ఎంపీడీవో రాజిరెడ్డి,ఎంఈఓ యాదగిరి ఎంపీఓ నరసింహారెడ్డి, కార్యదర్శి అరిఫ్ హుస్సేన్,వివిధ గ్రామాల కార్యదర్శులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకున్న 330 మంది..




**నారాయణపేటజిల్లా ప్రతినిధి,డిసెంబర్13 (సూర్యరేఖ)** సర్పంచ్ ఎన్నికల మూడో విడత పోలింగ్ సందర్భంగా మక్తల్ నియోజకవర్గానికి చెందిన మక్తల్,కృష్?,నర్వ, ఉట్కూరు,మగనూరు మండలాల్లో ఎన్నికల విధులు నిర్వర్తిస్తున్న ఉద్యోగులు ఇప్పటివరకు (13.12.2025) పోస్టల్ బ్యాలెట్ ద్వారా 330 తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

## కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థిని గెలిపించాలి

**సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్**



**ఖమ్మం,డిసెంబర్13(సూర్యరేఖ)** కాంగ్రెస్ తరపున ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులను గెలిపించాలని,అభివృద్ధికి అన్ని విధాలా సహకరిస్తానని సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు.శనివారం కల్లూరు మండల పరిధిలో లింగాల గ్రామంలో కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి బీరవెల్లి దుద్యాలు,వార్డ్ సభ్యులు గెలుపు కోసం ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ..స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపిస్తే గ్రామంను అభివృద్ధిపరిచి ప్రభుత్వ పథకాలన్నీ గ్రామానికి అందజేస్తామని అన్నారు.కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి,పాలకమండలికి ఓట్లు వేసి గెలిపించాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కల్లూరు మండలం నాయకులు ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ చౌదరి,పసుమర్తి చందర్రావు,ఏనుగు సత్యంబాబు,దేవరపల్లి వెంకటేశ్వరరావు,దేవరపల్లి మంగపతి,ఏఎంసీ డైరెక్టర్ నాగమణి శ్రీనివాసరావు,వార్డు సభ్యులు పాల్గొని మహా ర్యాలీ నిర్వహించారు.

## నాయకంపేటలో ఎన్నికల భద్రతపై పోలీసుల అవగాహన సమావేశం..







**బెల్లంపల్లి,డిసెంబర్13(సూర్యరేఖ)** కన్నేపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని క్రిటికల్ గ్రామమైన నాయకంపేటను మంచిర్యాల డీసీపీ భాస్కర్, బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్,మంచిర్యాల ఏసీపీ ప్రకాష్ కలిసి సందర్శించారు.ఈ సందర్భంగా గ్రామంలో పోటీ చేస్తున్న అభ్యర్థులతో పాటు గ్రామస్తులతో సమావేశం నిర్వహించారు.సమావేశంలో డీసీపీ భాస్కర్ మాట్లాడుతూ...ప్రతి ఓటరు నిర్భయంగా తన ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు.ఓటర్లను భయపెట్టే ప్రయత్నాలు చేసినా,ఎలాంటి భయభ్రాంతులకు గురి చేసినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని,సంబంధిత వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. అభ్యర్థులే ఇలాంటి అక్రమాలకు పాల్పడితే వారి అభ్యర్థిత్వాన్ని కూడా రద్దు చేస్తామని స్పష్టం చేశారు.ఎన్నికల సమయంలో మద్యం,డబ్బు లేదా ఇతర వస్తువుల పంపిణీ జరిగితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ఇలాంటి అక్రమాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తప్పవని తెలిపారు.ఎన్నికల నేపథ్యంలో ఎవరు కూడా గొడవలు,కొట్లాటలకు పాల్పడి కేసుల్లో ఇరుక్కొని ఇబ్బందులు పడవద్దని సూచించారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల డీసీపీ భాస్కర్, మంచిర్యాల ఏసీపీ ప్రకాష్,బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్, తాండూర్ సీఐ,దేవయ్య కన్నేపల్లి ఎస్ఐ, బందోబస్తుకు వచ్చిన హాజీపూర్ ఎస్ఐతో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.అనంతరం గ్రామంలో పోలీస్ సిబ్బంది కవాతు నిర్వహించారు.

# నేడు జాతీయ వరి పరిశోధనా సంస్థ10వ వ్యవస్థాపక దినోత్సవం

**రాజేంద్రనగర్,డిసెంబరు13(సూర్యరేఖ)** రాజేంద్రనగర్ లోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ రైస్ రీసెర్చ్(ఐఐఆర్ఆర్)10వ వ్యవస్థాపక దినోత్సవాన్ని ఈ నెల14తేదీ ఆదివారం నిర్వహిస్తున్నారు.వరిలో 100 రకాలను కనుగొని దేశ వ్యాప్తంగా వరి ఉత్పత్తులను పెంపొందించడానికి ఐఐఆర్ఆర్ క ృషి చేస్తుంది. 65 మంది శాస్త్రవేత్తలతో దేశ వ్యాప్తంగా 45 పండెడ్ సెంటర్లు,100 వాలీంటర్ సెంటర్లను కలిగి ఉన్న ఐఐఆర్ఆర్ వరి రకాలను కనుగొనడం ఉత్పత్తులను పెంపొందించడం, పరిశోధన ఫలితాలను రైతులకు చేరవేయడంలో ముందుండి పనిచేస్తుంది.ఈ నెల 14వ తేదీన నిర్వహించనున్న ఐఐఆర్ఆర్ 10వ వ్యవస్తాపక దినోత్సవాల వివరాలను ఆసంస్థ డైరెక్టర్ డాక్టర్ ఆర్ఎం సుందరం వివరించారు.రాజేంద్రనగర్ ఐఐఆర్ఆర్ ముందు ఈ సంస్థను ఆల్ ఇండియ కోఆర్డినేటెడ్ రైస్ ఇంప్రూవ్మెంట్ ప్రాజెక్టు (ఎఐసీఆర్ఐపీ)గా పిలిచేవారు.అది1965లో ఏర్పడింది.తర్వాత 1983లో డైరెక్టరేట్ ఆఫ్ రైస్ రీసెర్చ్ మారింది.



2014నుంచి ఈ సంస్థను ఇండి యన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ రైస్ రీసెర్చ్ (ఐఐఆర్ఆర్)గా పిలుస్తున్నారని తెలిపారు.



**-జాతీయ వరి పరిశోధన సంస్థ ఐఐఆర్ఆర్ డైరెక్టర్ డాక్టర్ సుందరం**

వ్యవస్థాపక దినోత్సవానికి భారతీయ వరి పరిశోధన మండలి(ఐసీఏఆర్)డిప్యూటీ డైరెక్టర్ జనరల్ (క్రాప్ సైన్సెస్)డాక్టర్ డీకే యాదవ ముఖ్యఅతిథిగా హాజరై ఐఐఆర్ఆర్ విశ్రాంత డైరెక్టర్ డాక్టర్ ఎస్వీఎస్ శాస్త్రీ మెమోరియల్,లు ప్రసంగిస్తారన్నారు.ఈ కార్యక్రమంలో గ్వాలియర్ ఆర్ఎస్ఎ్కవీవీ విశ్రాంత వైస్ చాన్సలర్ డాక్టర్ ఎస్.కె.రావు,ప్రొఫెసర్ జయశం కర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ చాన్స లర్ ప్రొఫెసర్ ఆల్దాస్ జానయ్య,ఐసీఏఆర్ అసిస్టెంట్ డైరెక్టర్ జనరల్,తదితరులు హాజరవుతారు.

# చిల్కానగర్ డివిజన్ అభివృద్ధికి నిధులు కేటాయించండి

**బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్**

**ఉప్పల్,డిసెంబర్13(సూర్యరేఖ)** ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డితో కలిసి చిల్కానగర్ డివిజన్ బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ ను జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో కలిసి చిల్కానగర్ డివిజన్ అభివ ృద్ధికి నిధులు కేటాయించాల్సిందిగా కోరడం జరిగింది. చిల్కానగర్ డివిజన్లోని శివాలయం వెనకాల ఇమామ్ గల్లీలో స్ట్రాం వాటర్ డ్రైన్స్,సిసి రోడ్ల కొరకు మరల మైసమ్మ ఆలయం పక్క వీధిలో సుభద్ర,సత్యవతి గల్లీలో సిసి రోడ్ల మరియు నాగదేవత ఎదురుగా ఉన్న ప్రాంతంలో సిసి రోడ్లకు కొరకు,ప్రశాంత్ నగర్ రోడ్ నెంబర్



1,2,లో సిసి రోడ్లకు,కళ్యాణపురి మర్రిచెట్టు దగ్గర నుండి కళ్యాణపురి పార్క్ వరకు సిసి రోడ్డు కొరకు,బీరప్పగడ్డ రామాలయం ప్రాంతంలో లైబ్రరీ ఎదురు గల్లీలో అదేవిధంగా లైబ్రరీ వెనకాల అన్నపూర? కాలనీలో సిసి రోడ్లు కొరకు నిధులు కేటాయించాల్సిందిగా కోరడం జరిగింది.అదేవిధంగా డివిజన్లోని పలు కాలనీలో కమ్యూనిటీ హాల్ ల నిర్మాణం కొరకు అజ్మత్ నగర్ కాలనీ,బీరప్పగడ్డ లైబ్రరీ వెనకాల అంబేద్కర్ నగర్ బస్తీ,ఇందిరానగర్ బస్తీ,చిల్కానగర్ గుట్టపైన నవోదయకాలనీ, మల్లికార్జున్ నగర్ లో కమ్యూనిటీ హాల్లో కొరకు నిధులు మంజూరు చేయాలని కోరినట్లు ప్రవీణ్ ముదిరాజ్ తెలిపారు. జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ సానుకూలంగా స్పందిస్తూ వివరించిన అభివృద్ధి పనులకు వీలైనంత త్వరలో నిధులు కేటాయిస్తానని హామీ ఇవ్వడం జరిగింది.

# పంచాయతీ ఎన్నికల పోలింగ్ ను సమర్థవంతంగా నిర్వహించాలి







**జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్.**

**పోలింగ్ డిస్ట్రిబ్యూషన్/రిసెప్షన్ కేంద్రాల పరిశీలన..**

**నారాయణపేటజిల్లాప్రతినిధి,డిసెంబర్13 (సూర్య రేఖ)** నారాయణపేట జిల్లాలో రెండవ విడతలో ఆదివారం నారాయణపేట దామరగిద్ద ధన్వాడ మరికల్ మండలాల పరిధిలోని గ్రామాలలో నిర్వ హించునున్న గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్ ను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధి కారి,జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ ఎన్నికల సిబ్బందిని ఆదేశించారు.గ్రామ పంచాయతీ రెండో సాధారణ ఎన్నికలు-2025లో భాగంగా శనివారం జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ ధన్వాడ,నారాయణపేట పోలింగ్ సామాగ్రి డిస్ట్రిబ్యూషన్/రిసెప్షన్ కేంద్రాలను శనివారం పరిశీలించారు.ఈ సందరగా కలెక్టర్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లోని ప్రతి కౌంటర్ ను, ఏర్పాట్లను పర్యవేక్షించారు.మొదటి విడత పోలింగ్ లో విధులు నిర్వహించిన వారిలో కొందరు రెండో విడత పోలింగ్ విధులకు నియమింపబడ్డారని తొలి విడతను విజయవంతంగా ముగించిన విధం గానే రెండో విడత పోలింగ్ ను సమర్థవంతంగా నిర్వహించాలని కలెక్టర్ సూచించారు.ఎన్నికల సామాగ్రిని చెక్ లిస్ట్ ప్రకారం క్షుణ?ంగా తనిఖీ చేసుకోవాలని తెలిపారు.ముఖ్యంగా బ్యాలెట్ పేపర్ల ను ఒకటికి రెండుసార్లు క్షుణ?ంగా చెక్ చేయాలన్నారు. ఏవై నా సమస్యలు ఉంటే జోనల్,రూట్ అధికారులకు తెలియజేయాలని సూచించారు. ఎన్నికల కమిషన్ నియమ నిబంధ నలను పాటిస్తూ ఎన్నికల ప్రక్రియ పూర్తిచేయాలని ఆదేశించారు.రాష్ట్ర ఎన్నికల కమిషనర్ వెబ్ కాస్టింగ్ ద్వారా పోలింగ్ ను పర్యవేక్షించే అవకా శం ఉందని,పోలింగ్ కేంద్రాల్లో కెమెరాలను ఎవరూ ఆఫ్ చేయవద్దని ఆమె సూచించారు. పోలింగ్ కేంద్రాల లోపలికి పోలీసులు వెళ్లరాదని కేంద్రాల ఆవరణలోనే బందోబస్తు చేయాలని కలెక్టర్ సూచించారు. పోలింగ్ కేంద్రాలకు వెళ్లనున్న ఎన్నికల సిబ్బందితో మాట్లాడారు. పోలింగ్ సిబ్బందికి ఏర్పాటు చేసిన భోజనాన్ని కలెక్టర్ పరిశీలించారు. రూట్ జోనల్,నోడల్ అధికారులు అప్రమత్తంగా ఉంటూ ఏవైనా సమస్యలు ఎదురైతే వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. పోలింగ్ సిబ్బంది చెక్ లిస్ట్ ప్రకారం తమకు అందజేసే సామాగ్రిని జాగ్రత్తగా క్షుణంగా పరిశీలించుకోవాలని, అదనపు సామాగ్రి ఆర్.ఓ జోనల్ అధికారుల వద్ద ఉంటుందని అవసరమైన వారు ఆయా అధికారులను సంప్రదించాలని తెలిపారు.ఫామ్ 9 ప్రకారం సిబ్బంది తప్పని సరిగా బ్యాలెట్ బాక్స్ చెక్ చేసుకోవాలన్నారు. ఆదివారం సరిగ్గా ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రక్రియను ప్రారంభించాలని, అలాగే మధ్యాహ్నం 2 గంటలకు ఓట్ల లెక్కింపు చేపట్టాలనీ,ఓట్ల లెక్కింపు పూర్తయిన తర్వాత అబ్జర్వర్ ఆదేశాల అనంతరమే ఫలితాలను వెల్ల డించాలని కలెక్టర్ ఆదేశించారు. పోలింగ్,కౌంటింగ్ ప్రక్రియ ముగిసిన అనంతరం అందించిన సామాగ్రిని జాగ్రత్తగా సీల్ చేసి డిపాజిట్ చేయాలని పేర్కొన్నా రు. సిబ్బందికి సందేహాలు ఉంటే డిస్ట్రిబ్యూషన్ సెంట ర్లలో ప్రత్యేకంగా ట్రైనింగ్ ఏర్పాటు చేశామని వాటి ద్వారా సందేహాలను నివ ృత్తి చేసుకొని ఎలాంటి పొర పాట్లు లేకుండా పోలింగ్ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు.కాగా జిల్లా అదనపు కలెక్టర్లు సంచిత్ గంగ్వర్ శ్రీను,దామ రగిద్ద,మరికల్ పోలింగ్ సామాగ్రి డిస్ట్రిబ్యూషన్ /రిసెప్షన్ సెంటర్లను సందర్శించి ఏర్పాట్లను పర్యవేక్షించారు.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారులు ఎంపిడిఓలు, తహసీల్దార్లు, ఇతర ఎన్నికల సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థికి అవకాశం ఇవ్వండి.. అభివృద్ధి చేసి చూపుతా..

**సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్**



**ఖమ్మం,డిసెంబర్13(సూర్యరేఖ)** కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి అవకాశం ఇవ్వాలని,అభివ ృద్ధికి అన్ని విధాలా సహకరిస్తానని సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు.కల్లూరు మండలం ఎర్రబోయినపల్లి గ్రామపంచాయతీ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి పోట్రూ అర్జున్ రావును,వార్డు సభ్యులను,అఖండ మెజార్టీతో గెలిపించాలని ప్రచారం నిర్వహించారు.అధికారంలో ఉన్న పార్టీ అభివ ృద్ధి చేయడానికి వీలు ఎక్కువగా ఉంటుందని,పవిత్రమైన ఓటును అర్జున్ రావుకు వేసి గెలిపించాలన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ దొడ్డపనేని శ్రీనివాసరావు,తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పోట్రూ శీను,కాకర్ల రంగారావు,పోట్రూ సత్యం,బండి శ్రీనివాసరావు,జోజి నల్లగట్ల పుల్లయ్య,కల్లూరు మండలం నాయకులు ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ,పసుమర్తి చందర్రావు,ఏనుగు సత్యంబాబు పెద్దబోయిన శ్రీనివాసరావు,తోట సుబ్బారావు,దామాల్ రాజు రాజుబోయిన శీను,మహిళలు,గ్రామప్రజలు పాల్గొన్నారు.

## ఆశీర్వదిస్తే గ్రామ అభివృద్ధి చేస్తా..

**చిర్రకుంట భాజపా సర్పంచ్ అభ్యర్థి దుర్గం లలిత**



**మందమర్రి,డిసెంబర్13(సూర్యరేఖ)** తనను ఆశీర్వదించి గెలిపిస్తే గ్రామ అభివ ృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేస్తానని చిర్రకుంట సర్పంచ్ అభ్యర్థి దుర్గం లలిత అన్నారు.మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా మందమర్రి మండలంలోని చిర్రకుంట గ్రామ పంచాయతీలో భారతీయ జనతా పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి దుర్గం లలిత శనివారం ప్రచారంలో దూసుకెళుతున్నారు.తన మద్దతు దారులతో కలసి గ్రామంలో బారి ర్యాలీ నిర్వహించి ఇంటింటికి తిరిగి ఓటర్లను కలిసి ఓటు అభ్యర్థిం చారు.తనను ఆదరించి గెలిపిస్తే అందరికీ అందుబాటులో ఉంటూ నిరంతరం ప్రజా సేవ చేస్తానని,గ్రామ అభివ ృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేస్తా నని హామీ ఇచ్చారు. చిర్రకుంట గ్రామస్తులందరూ ఈ నెల 17న జరగ నున్న సర్పంచ్ ఎన్నికల్లో తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని గడప గడపకు తిరుగుతూ ఆడపడుచులకు బొట్లు పెడుతూ ఓటు అభ్య ర్థించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు డివి దీక్షితులు, గిర్నాటి జనార్ధన్, గ్రామస్తులు,మద్దతుదారులు మహిళలు పాల్గొన్నారు.

## ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తా మామిడిగట్టు సర్పంచ్ అభ్యర్థి గజ్జెభాను



**మందమర్రి,డిసెంబర్13(సూర్యరేఖ)** తనను ఆశీర్వదించి గెలిపిస్తే గ్రామ అభివ ృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేస్తానని మామిడిగట్టు సర్పంచ్ అభ్యర్థి గజ్జె భాను అన్నారు.మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా మందమర్రి మండలంలోని మామిడిగట్టు గ్రామ పంచాయతీలో సర్పంచ్ అభ్యర్థి గజ్జె భాను శనివారం ప్రచారం చేపట్టారు.తన మద్దతు దారులతో కలసి గ్రామంలో బారి ర్యాలీ నిర్వహించి ఇంటింటికి తిరిగి ఓటర్లను కలిసి ఓటు అభ్యర్థించారు.తనను ఆదరించి గెలిపిస్తే అందరికీ అందుబా టులో ఉంటూ నిరంతరం ప్రజా సేవ చేస్తానని,గ్రామ అభివృద్ధికి చిత్తశు ద్ధితో కృషి చేస్తానని హామీ ఇచ్చారు.మామిడిగట్టు గ్రామస్తులందరూ ఈ నెల17న జరగనున్న సర్పంచ్ ఎన్నికల్లో తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని గడప గడపకు తిరుగుతూ ఆడపడుచులకు బొట్లు పెడుతూ ఓటు అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, మహిళలు మద్దతుదారులు పాల్గొన్నారు.

# రాజకీయ కుట్రతోనే డీ లిమిటేషన్ ప్రక్రియ

**గందరగోళంగా డివిజన్ల విభజన..**
**ఎంఐఎం పార్టీకి తొత్తుగా కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర ..**
**పారదర్శకంగా వార్డుల విభజన చేయాలని సూచన..**
**రంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షులు పంతంగి రాజగోపాల్ గౌడ్**



**రాజేంద్రనగర్,డిసెంబర్13(సూర్యరేఖ):** డీలిమిటేషన్ పేరుతో రాజకీయ కుట్రకు కాంగ్రెస్ ప్రభుత్వం తెరలేపిందని రంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షులు పంతంగి రాజగోపాల్ గౌడ్ అన్నారు.రాజేంద్రనగర్ అసెంబ్లీ కన్వీనర్ పొన్నమోని మల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన అసెంబ్లీ నాయకుల ముఖ్య సమావేశంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన డివిజన్ల విభజన ఒక రాజకీయ కుట్ర అని భారతీయ జనతా పార్టీ తీవ్రంగా ఖండించింది.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ...తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎంఐఎం పార్టీని మెప్పించేందుకు,వెనుకబడిన వర్గాలు,హిందూ సమాజాన్ని రాజకీయంగా నిర్వీర్యం చేయాలనే దురుద్దేశంతో డివిజన్లను కావాలని వక్రీకరించి విభజించిందని ఆరోపించారు.డివిజన్ల విభజన జనాభా ఆధారంగా జరిగిందా..?ఓటర్ల సంఖ్య ఆధారంగా జరిగిందా?లేక మత ప్రాతిపదికన ఎంఐఎం గెలిచేలా ప్లాన్ చేసి చేశారా అని రాష్ట్ర ప్రభుత్వాన్ని బీజేపీ సూటిగా ప్రశ్నిస్తోంది. ఎంఐఎం అధికారం పెంచే విధంగా సరిహద్దులు మార్చడం రాజ్యాంగ విరుద్ధం ప్రజాస్వామ్యానికి ముప్పు అని స్పష్టం చేశారు.కాంగ్రెస్-ఎంఐఎం మధ్య ఉన్న అప్రకటిత పొత్తు వల్లే ఈ డివిజన్ల విభజన జరిగిందని,ఇది ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకుండా చీకటి ఒప్పందాల ద్వారా అమలు చేసిన దారుణ నిర?యమని విమర్శించారు.బీజేపీ ఈ అంశంపై నిశ్శబ్దంగా ఉండబోదని,అవసరమైతే ప్రజా ఉద్యమం న్యాయపోరాటం,చేసి అయినా కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పుతామని హెచ్చరించారు. వార్డుల విభజన గందరగోళంగా ఉందని, ప్రజల నుంచి వస్తున్న అభ్యంతరాలను పరిశీలించి.. పారదర్శకంగా వార్డుల విభజన చేయాలని పంతంగి రాజగోపాల్ గౌడ్ అన్నారు.కాలనీలు, బస్తీలను రెండు, మూడు ముక్కలు చేసి ఆయా వార్డుల్లో కలుపారన్నారు.ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జే.అంజన్ కుమార్ గౌడ్, గోల్కొండ గోషామహల్ జిల్లా ఇన్‌చార్జ్ వై.శ్రీధర్ చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ ఎన్.మల్లా రెడ్డి మణికొండ మున్సిపల్ మాజీ చైర్మన్ కే.నరేందర్ రెడ్డి,జిల్లా కార్యదర్శి ఎం.కొమురయ్య జిల్లా ఉపాధ్యక్షులు సిహెచ్. నందకిషోర్,వనపర్తి ప్రబారి బొక్క బాల్ రెడ్డి,కో-కన్వీనర్ బుర్ర మహాలింగం గౌడ్,ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యులు అడికె రాజు,ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యులు డి.సత్యనారాయణ ఎస్.విజయ్ కుమార్ హరికిషన్ జీ,బాబురావు యాదవ్ నిఖిల్,బాత్కు శ్రీనివాస్ యాదవ్,శంషాబాద్ భాస్కర్ రెడ్డి,వంశీ యాదవ్,డివిజన్ల అధ్యక్షులు సులిగే వెంకటేష్ సందీప్ ముదిరాజ్,ఎస్.వినయ్ రెడ్డి జీ.పాండుయాదవ్,రవి కాంత్ రెడ్డి, కే.మహేష్ యాదవ్,మల్లేష్ చారి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాదారణతో ముందుకు దూసుకుపోతున్న మాద్వార్ గ్రామం సర్పంచ్ అభ్యర్థి డాక్టర్ శ్రీనివాసరెడ్డి





బ్రహ్మరథం పడుతున్న ప్రజలు..

**నారాయణపేటజిల్లా ప్రతినిధి,డిసెంబర్13 (సూర్యరేఖ)** నారాయణపేట్ట జిల్లా,మక్తల్ మండలంలోని మద్వార్ గ్రామానికి చెందిన డాక్టర్ శ్రీనివాసరెడ్డి ప్రజలతో దశాబ్దాల అనుబంధాన్ని ఏర్పరచుకున్నారు.నారాయణపేట జిల్లా మక్తల్ మండలం మాధ్వార్ గ్రామం బిజెపి అసెంబ్లీ కన్వీనర్ మక్తల్ కర్నేస్వామి శనివారం శ్రీనివాస్ రెడ్డికి మద్ద తుగా మాధ్వార్ గ్రామంలో ప్రచారంలో పాల్గొన్నారు.ఈ సందఠరేగా సర్పంచ్ అభ్యర్థి శ్రీనివాస్ రెడ్డి గురించి ప్రజలు మాట్లాడుతూ...గ్రామ సమస్య ఏదైనా సరే పరిష్కరించి గ్రామ అభివృద్ధిని ముందుకు తీసుకెళ్తాడని గ్రామ సర్పంచ్ గా ఎన్నుకోవాలని కోరారు.డాక్టర్ శ్రీనివాసరెడ్డి 2019లో రాజకీయ రంగ ప్రవేశం చేశాడని మాధ్వార్, సోమేశ్వర బండ,బిజెపి ఎంపీటీసీ అభ్యర్థిగా స్వల్ప మెజారిటీతో ఓటమి చెంది,ఎక్కడ ఓటమి కృంగి పోకుండా నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ,తనకంటూ ఒక ప్రత్యేక రాజకీయ గుర్తింపు తెచ్చుకున్న వ్యక్తి డాక్టర్ శ్రీనివాసరెడ్డి శనివారం మళ్ళీ అదే ప్రజా ఆధారణతో స్థానిక ఎన్నికల్లో సర్పంచ్ బరిలో మాద్వార్ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా పదిమంది వార్డు సభ్యులతో కలిసి బరిలో ఉన్నారు. మాధ్వార్ గ్రామ ప్రజలు ప్రచారంలో మహిళలు భారీ ఎత్తున పాల్గొని బ్రహ్మరథం పడుతున్నారు.గెలపే లక్ష్యంగా గ్రామ అభివ ృద్ధి యువతతో ప్రజాధరణ పొందుతూ ముందుకు సాగుతున్నారని ప్రజలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి సంతోష్ రెడ్డి ఆశప్ప,రామకృష వడ్ల శ్రీనివాస్,లక్ష్మా రెడ్డి,బాట నరసింహ,పూజారిబాలప్ప,జోగు వెంకటేష్ పుల్లకూరి నాగప్ప,స్థానిక మహిళలు వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

# యాదాద్రి లక్ష్మీనర్సింహ్మాడి ఆశీస్సులతో ప్రజలంతా సంతోషంగా ఉండాలి

**నిరంతరం ప్రజల సంక్షేమం కోసమే పని చేస్తా..**
**రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి**

**రాజేంద్రనగర్,డిసెంబర్13(సూర్యరేఖ)** యాదాద్రి లక్ష్మీనర్సింహ్మా స్వామి ఆశీస్సులు అందరిపై ఉండాలని,రాజేంద్రనగర్ నియోజకవర్గం స్వామివారి ఆశీస్సులతో మరింత అభివ ృద్ధి చెందాలని నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు.తాను నిరంతరం ప్రజలకు మంచి చేయాలనే ఉద్దేశ్యంతోనే పని చేస్తానని వివరించారు.శనివారం ఆయన డివిజన్ పరిధిలోని మైలార్ దేవ్ పల్లి విలేజ్ హనుమాన్ దేవాలయం నుంచి శ్రీలక్ష్మీనరసింహ స్వామి దర్శనార్థం మొక్కుబడిలో భాగంగా ఆయన సుమారు 60 మంది యువనాయకులు కార్యకర్తలతో కలిసి తరలివెళ్లారు.ఈ సందఠరేగా ఆయన మాట్లాడుతూ...గతంలో స్వామివారిని దర్శించుకుంటానని మొక్కుకోవడం జరిగిందన్నారు.ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు.నియోజకవర్గం నుంచి సుమారు 60 మంది యువనాయకులు కార్యకర్తలతో కలిసి యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ



స్వామి దర్శించుకునేందుకు వెళ్లడం ఆనందంగా ఉందన్నారు.

## ప్రశాంతంగా నవోదయ ప్రవేశ పరీక్ష

**మందమర్రి,డిసెంబర్13(సూర్యరేఖ)**పట్టణంలోని ఆదర్శ పాఠశాలలో శనివారం నిర్వహించిన జవహర్ నవోదయ ప్రవేశ పరీక్ష సమర్థవంతంగా ముగిసిందని ఛీఫ్ సూపరిండెంటెంట్,మోడల్ పాఠశాల ప్రిన్సిపల్ సారా తస్నీమ్ తెలిపారు.ఈ సందఠరేగా ఆమె మాట్లాడుతూ...జవహర్ నవోదయ పాఠశాలలో 6వ తరగతి ప్రవేశం పొందేందుకు 283 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా 174మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారని,పరీక్ష సందఠరేగా కేంద్రం వద్ద వైద్య ఆరోగ్యశాఖ ఆద్వర్యంలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశామని, ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా పోలీసులు బందోబస్తును ఏర్పాటు చేయగా విద్యా, వైద్య శాఖల సహకారంతో పరీక్షను ప్రశాంతంగా నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు.



## మెస్సి వర్సెస్ రేవంత్..పుట్ బాల్ మ్యాచ్ ను తిలకించిన గడ్డం రవికుమార్



**ఉప్పల్,డిసెంబర్13(సూర్యరేఖ)**హైదరాబాద్ లోని ఉప్పల్ స్టేడియంలో ప్రపంచ ఫుట్ బాల్ ఆటగాడు లియోనెల్ మెస్సి,తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మధ్య శనివారం సాయంత్రం మ్యాచ్ కొనసాగుతుంది.ఈ నేపథ్యంలో అభిమానుల కేరింతలతో మ్యాచ్ ఆసక్తిగా జరుగుతుంది.సింగరేణి ఆర్ఆర్-అర్జెంటీనా టీం మధ్య రసవత్తరంగా కొనసాగింది.మ్యాచ్ ను రాష్ట్ర యూత్ కాంగ్రెస్ మాజీ కార్యదర్శి గడ్డం రవికుమార్ అభిమానులతో కలిసి వీక్షించారు.ఇందులో భాగంగా మొదటగా రేవంత్ రెడ్డి గోల్ కొట్టి అభిమానుల మనసు గెలుచుకున్నారు.ఈ సందర్భంగా సీఎం రేవంత్ పెనాల్టీ షూటౌట్లో గోల్ కొట్టగా మెస్సీ చప్పట్లు కొట్టి అభినందించారు. అనంతరం మెస్సీ,రేవంత్ కలిసి స్టేడియంలో కలియతిరుగుతూ అభిమానులకు అభివాదం చేశారు.

## ఎన్నికల కోసం పోలింగ్ కేంద్రాలకు బయలుదేరి వెళ్లిన పోలింగ్ సిబ్బంది..




**రామాయంపేట,డిసెంబర్13(సూర్యరేఖ)**రామాయంపేట మండల వ్యాప్తంగా ఆదివారం నిర్వహించనున్న గ్రామపంచాయతీ ఎన్నికల కోసం ఎంపీడీవో కార్యాలయం నుంచి పోలింగ్ సిబ్బంది బయలుదేరారు. 16గ్రామపంచాయతీలకు సంబంధించిన ఎన్నికల సామగ్రిని మెదక్ ఆర్డీఓ రమాదేవి ఆధ్వర్యంలో అధికారులు పోలింగ్ సిబ్బందికి అప్పగించారు.ఈ ఎన్నికలకు పోలింగ్ మెషిన్లు,బ్యాలెట్ పత్రాలు,ఇతర అవసరమైన సామగ్రిని స్వీకరించిన సిబ్బంది గ్రామాలవారీగా ప్రత్యేక బస్సుల్లో పోలింగ్ కేంద్రాలకు బయలుదేరి వెళ్లారు.ఎన్నికల ప్రక్రియ సజావుగా కోనసాగేలా అన్ని ఏర్పాట్లు చేశారు.మండలంలో పంచాయతీ ఎన్నికలు శాంతియుతంగా ఎన్నికల నియమావళి ప్రకారం జరగాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో మండల ఎంపీడీవో శాజీలొద్దీన్,మండల తహసీల్దార్ రజనీకుమారి పోలింగ్ అధికారులు పాల్గొన్నారు.

## ఆశీర్వదిస్తే గ్రామ అభివృద్ధి చేస్తా కాంగ్రెస్ అభ్యర్థి రాజయ్య






**మందమర్రి,డిసెంబర్13 (సూర్యరేఖ)** గ్రామ అభివృద్ధి చేయాలనే సంకల్పంతో కాంగ్రెస్ పార్టీ బరపరచిన అభ్యర్థిగా సర్పంచ్ బరిలో ఉన్నానని, ప్రజలు ఉంగరం గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదిస్తే గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని సర్పంచ్ అభ్యర్థి అసంపల్లి రాజయ్య అన్నారు. శనివారం గ్రామంలో కాంగ్రెస్ నాయకులు,తన మద్దతుదారులతో కలసి ర్యాలీగా గడప గడపకు తిరిగి ఓటర్లను కలిసి తన ఉంగరం గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు.తనను సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామంలో ఉన్నటువంటి సమస్యలను తెలుసుకొని అభివృద్ధి చేయడానికి ముందుంటానని తెలిపారు.ఎల్ల వేళల గ్రామాన్ని అంటిపెట్టుకుని అందుబాటులో ఉంటూ ప్రజా సేవను తన బాధ్యతగా భావించి అందరినీ కలుపుకుపోయి సమస్యలను పరిష్కరించడానికి తన వంతు సహాయ, సహకారాలు అందిస్తానని ఆయన అన్నారు.తనను ఆదరించి గెలిపిస్తే గ్రామ అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేయడంతోపాటు ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని అన్నారు.ఈ నెల17న జరగనున్న ఎన్నికల్లో తనను ఆశీర్వదించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఎగుడ రాయమల్లు,మనోహర్, యాదగిరి మల్లేష్,గ్రామస్తులు,మద్దతుదారులు పాల్గొన్నారు.

# ఇన్సిడెంట్ ఫ్రీగా ఎన్నికలు నిర్వహించాలి

**ఎన్నికల కమిషన్ నిబంధనలకు లోబడి పనిచేయాలి..**

**రెండవ విడత ఎన్నికలకు 700 మంది పోలీసు అధికారులు,సిబ్బందితో భారీ బందోబస్తు ఏర్పాటు..**

**సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద అదనపు బలకాల మోహరింపు..**

**నారాయణపేట జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్**

**నారాయణపేటజిల్లా ప్రతినిధి,డిసెం బర్ 13 (సూర్యరేఖ)** రెండవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ప్రజలు ప్రశాంత వాతావరణంలో, నిస్పక్షపాతంగా,నిరభయంగా తమ ఓటు హక్కు వినియోగించుకునేలా పోలీస్ అధికారులు,సిబ్బంది అప్రమత్తంగా ఉండి ఇన్సిడెంట్ ఫ్రీగా ఎన్నికల నిర్వహించాలని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ తెలిపారు. నారాయణపేట దామరిగిద్ద,ధన్వాడ, మరికల్ మండలాలలో ఎన్నికల విధులు నిర్వర్తించే పోలీసు అధికారులు సిబ్బంది అందరికి నారాయణపేట జిల్లా కేంద్రంలోని గాయత్రి ఫంక్షన్ హాల్ లో జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ భద్రతాపరమైన సూచనలు చేశారు.ఈ సందరరేగా ఎస్పీ మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యం లో 700 మంది పోలీసు అధికారులు సిబ్బందితో భారీ బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని, నాలుగు మండలాలలో మొత్తం 28 రూట్లుగా విభ జించి బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు అప్రమత్తంగా ఉండాలని ఏమైనా జరిగిన వెంటనే అక్కడికి చేరుకుని సమస్య పరిష్కరించేందుకు 05 స్ట్రైకింగ్ ఫోర్స్,05 స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ ఏర్పాటు చేయడం జరిగిందని,వీరు నిరంతరం



పెట్రోలింగ్ నిర్వహిస్తూ అప్రమత్తంగా ఉండాలని సంబంధిత పోలింగ్ కేంద్రాల వద్ద విధులు నిర్వహించే పోలీసులతో మాట్లాడుతూ ఉండాలని సూచించారు.అదేవిధంగా ఆయా పోలీస్ స్టేషన్ పరిదిలో ఉన్న మొబైల్ రూట్ లను,వాటి పరిధిలోకి వచ్చే గ్రామాలు,సమస్యత్మక పోలింగ్ కేంద్రాల వివరాలను,ఆక్కడ నియమించిన పోలీస్ అధికారుల వివరాలను పరిశీలించి ఆయా రూట్ లలో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలోతీసుకోవాల్సిన జాగ్రత్తలపై పోలీస్ అధికారులకు పలు సూచనలు చేశారు.పోలింగ్ రోజు,పోలింగ్ కేంద్రాల దగ్గరా పాటించాల్సిన నియమాలను తెలియజేశారు ఎలక్షన్స్ సమయంలో పోలీసు అధికారులు ఎలక్షన్ రోజు, ఎలక్షన్ తర్వాత కౌంటింగ్ పూర్తి అయ్యే వరకు అప్రమత్తంగా ఉండాలని అన్నారు.పోలీస్ స్టేషన్ పరిధిలోని పోలింగ్ కేంద్రాలపై పూర్తిగా అవగాహన కలిగి ఉండి,పకడ్బందీగాచర్యలు తీసుకోవాలని సూచించారు.పోలింగ్ రోజు పోలింగ్ స్టేషన్ల



దగ్గర 16 3(బి.యన్.ఎస్.ఎస్)యాక్ట్ అమల్లో ఉంటుందని, పోలింగ్ కేంద్రాల చుట్టూ 200 మీటర్ల లోపల ఎవ్వ రినీ రానివ్వకూడదని ఓటు హక్కు వినియోగించుకోనే వారు పోలింగ్ కేంద్రాలకు ఎట్టి పరిస్థితిలో సెల్ ఫోన్లు,ఇంక్ బాటిల్స్,ఇతర హాని కలిగించే వస్తువులు తీసుకురాకుండా జాగ్రత్తగా తనిఖీ చేయాలని అన్నారు.ఏదైనా సమస్య వస్తె వెంటనే సంబంధిత పై అధికారులు సమాచారం అందించాలని అన్నారు.ఎన్నికల్లో గెలుపొందిన అభ్యర్థులు విజయోత్సవ ఊరేగింపు,ర్యాలీలకు అనుమతి లేదని,ఈ సందర్భంగా ఎస్పీ తెలియజేసారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీలు నల్లపు లింగయ్య మహేష్,రఘునాథ్,సీఐలు ఎస్ఐలు, పోలీసు సిబంది,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఆసుపత్రి ఏర్పాటు..

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల,డిసెంబర్13(సూర్యరేఖ)** ప్రజల సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం వైద్య రంగాన్ని బలోపేతం చేస్తూ మెరుగైన వైద్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.శుక్రవారం జిల్లాలోని చెన్నూర్ మండల కేంద్రంలో కొనసాగుతున్న 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...ప్రజలకు మరింత చేరువలో మెరుగైన వేగవంతమైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణాన్ని చేపట్టిందని తెలిపారు.వైద్య రంగాన్ని బలోపేతం చేస్తూ ప్రజలకు వైద్య సేవలను సకాలంలో అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని, ఇందులో భాగంగా చేపట్టిన ఆసుపత్రి నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని,గుత్తేదారుల సమన్వయంతో పనులను వేగవంతం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలుర ఉన్నత పాఠశాలను సందర్శించి పాఠశాలలో చేపట్టిన మరమ్మత్తు పనులను పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు సకల సౌకర్యాలతో కూడిన నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని,ఈ క్రమంలో పాఠశాలలో చేపట్టిన మరమ్మత్తు,అభివృద్ధి పనులను త్వరగా పూర్తిచేసి వినియోగంలోకి తీసుకువచ్చే విధంగా అధికారులు కృషి చేయాలని తెలిపారు.విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్యను అందించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులను సందర్శించి పనులు త్వరగా పూర్తిచేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని,పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించే విధంగా గుత్తేదారుల సమన్వయంతో పని చేయాలని తెలిపారు.మండల కేంద్రంలో చేపట్టిన అమృత్ 2.0 నిర్మాణ పనులను పరిశీలించి ప్రతి నివాసానికి నిరంతరాయంగా త్రాగునీటిని అందించేందుకు చేపట్టిన నీటి ట్యాంకు నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ ఎన్నికలకు కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు..

**తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్**





**రామాయంపేట,డిసెంబర్13(సూర్యరేఖ)** రామాయంపేట మండలంలో ఆదివారం జరగనున్న రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా,పారదర్శకంగా సాగేందుకు పోలీసు యంత్రాంగం విస్తృత ఏర్పాట్లు చేపట్టింది.ఈ మేరకు తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్ పోలీసు సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించి ఎన్నికల విధులపై స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేశారు.

ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ... రామాయంపేట మండలంలోని అన్ని గ్రామాల్లో కట్టుదిట్టమైన పోలీసు భద్రతా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.సమస్యాత్మక గ్రామాల పరిధిలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా అదనపు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.ఎన్నికల దృష్ట్యా గ్రామాల్లో సెక్షన్144 అమల్లో ఉంటుందని స్పష్టం చేశారు.పోలింగ్ కేంద్రాలకు 200మీటర్ల పరిధిలో ఎలాంటి ప్రచార కార్యకలాపాలు నిర్వహించరాదని అనుమతులు లేకుండా ఎన్నికల నియమావళిని ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామస్తులు తమ ఓటు హక్కును బాధ్యతాయుతంగా,స్వేచ్ఛగా వినియోగించుకోవాలని ఎన్నికలు శాంతియుత వాతావరణంలో సజావుగా సాగేలా పోలీసులకు సహకరించాలని డీఎస్పీ నరేందర్ గౌడ్ విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశం లో రామాయంపేట ఎస్సై బాలరాజ్,రెండవ ఎస్సైఅరవింద్ కుమార్తో పాటు ఇతర పోలీసు అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# ఆరు గ్యారెంటీలకు చట్టబద్ధత ఎప్పుడని ప్రశ్నించిన శ్రీకాంత్

**నాంపల్లి,హైద్రాబాద్,డిసెంబర్12(సూర్యరేఖ)** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సమయంలో రాష్ట్ర ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలపై భారతీయ జనతా పార్టీ యువనాయకుడు,సెంట్రల్ జోన్ కార్వాన్ నియోజకవర్గం లంగర్ హౌస్ డివిజన్ అధ్యక్షులు శ్రీకాంత్ కీలక వ్యాఖ్యలు చేశారు.ఈ ఆరు గ్యారెంటీలకు చట్టబద్ధత కల్పిస్తామన్న సీఎం రేవంత్ రెడ్డి రెండేళ్లుగా ఏం చేస్తున్నారని ధ్వజమెత్తారు.ఈ సందర్భంగా లంగర్ హౌస్ డివిజన్ అధ్యక్షులు శ్రీకాంత్ మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాంగ్రెస్ పార్టీ రెండేళ్లుగా ప్రజలను మోసం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఆరు అమలుకు బడ్జెట్ లేదని ఆర్థిక మంత్రి అంటున్నారని,అన్నీ తెలిసి కూడా కాంగ్రెస్ అమలుకు వీలుకాని హామీలు ఎలా ఇచ్చిందని శ్రీకాంత్ ప్రశ్నించారు.బడ్జెట్ లేదన్న విషయం కాంగ్రెస్ కు ముందు తెలియదా అని ఆయన నిలదీశారు.న్యాయస్థానం చొరవ తీసుకోని సీఎం డిప్యూటీ సీఎంలపై చీటింగ్ కేసు పెట్టాలన్నారు. ప్రభుత్వం 6 గ్యారెంటీలకు చట్ట బద్దత కల్పిస్తమని చెప్పి నేటికి రెండేళ్లు ఆయినా కానీ ఆ ఆరు గ్యారెంటీలకు చట్టబద్దత రాలేదన్నారు.రెండేళ్లుగా



ప్రజలకు ఇచ్చిన హామీలను మరిచి కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తోందని,అమలుకు నోచుకోని హామీలు నాడు ఇచ్చి నేడు ఆర్థిక పరిస్థితి బాలేదని అంటున్నారని శ్రీకాంత్ ఆగ్రహం వ్యక్తం చేశారు.కాంగ్రెస్ కు పాలనపై చిత్తశుద్ధి ఉంటె ప్రజలకు ఇచ్చిన 6 గ్యారెంటీల హామీకు చట్ట బద్దత కల్పించి,వెంటనే అమలు చెయ్యాలని శ్రీకాంత్ డిమాండ్ చేసారు.

# జాజాపూర్ పోలింగ్ కేంద్రంపరిశీలన





**జిల్లా కలెక్టర్**

**నారాయణపేటజిల్లా ప్రతినిధి,డిసెంబర్13 (సూర్యరేఖ)** రెండో విడత ఎన్నికల పోలింగ్ నిర్వహించే నారాయణపేట మండలంలోని జాజాపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని శనివారం రాత్రి జిల్లా కలెక్టర్ సందర్శించి ఆదివారం నాటి పోలింగ్ కు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు.కాగా జాజాపూర్ లో మొత్తం12 వార్డులు,4186 మంది ఓటర్లు ఉన్నారు.అయితే జాజాపూర్ సమస్యాత్మక పోలింగ్ కేంద్రమని,సీసీ కెమెరాల ఏర్పాటు చేశారా లేదా అని కలెక్టర్ ఎంపిడివోను అడిగి తెలుసుకున్నారు. ఆదివారం పోలింగ్ అనంతరం మధ్యాహ్నం 2గంటలకు ఓట్ల లెక్కింపు చేపట్టాలని, ఓటర్లు అధికంగా ఉన్నారని,ఓట్ల లెక్కింపు ప్రక్రియలో జాప్యం లేకుండా చూసుకోవాలని ఆర్వోకు సూచించారు.అలాగే 2 వేల కంటే ఎక్కువ ఓటర్లు ఉన్న కోటకొండ,కొల్లంపల్లి గ్రామాలలోనూ ఓట్ల లెక్కింపు ప్రక్రియలో ఆలస్యం జరగకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఎంపీడీవో సుదర్శన్ ను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో తహాసీల్దార్ అమరేంద్ర కృష్ణ,నోడల్ అధికారి అబ్దుల్ ఖలీల్ రంగారావు,డీపీఆర్వో రషీద్,పంచాయతీ సెక్రెటరీ సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా ప్రజలకు అందుబాటులో పోర్టబుల్ ఎక్స్ రే మిషన్

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**




**మంచిర్యాల,డిసెంబర్13(సూర్యరేఖ)** జిల్లాలోని క్షయ వ్యాధిగ్రస్తులకు ప్రజలకు కేంద్ర క్షయ నియంత్రణ విభాగం,రాష్ట్ర వైద్య-ఆరోగ్యశాఖ క్షయ నియంత్రణ విభాగం సంయుక్త ఆధ్వర్యంలో పోర్టబుల్ ఎక్స్ రే మిషన్ను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ చాంబర్ లో జిల్లా వైద్య-ఆరోగ్యశాఖ అధికారి డా.ఎస్.అనిత,ప్రోగ్రాం అధికారి డా.సుధాకర్ నాయక్ లతో కలిసి పోర్టబుల్ ఎక్స్ రే మిషను ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...జిల్లా ప్రజల సౌకర్యార్థం23 లక్షల రూపాయలతో పోర్టబుల్ ఎక్స్ రే మిషన్ అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని,ఈ నెల 21వ తేదీ నుండి జిల్లాలో సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు.జిల్లాలో మారుమూల గ్రామాలలోని 1 లక్షా 76 మందికి పరీక్షలు నిర్వహించేందుకు ప్రణాళిక సిద్ధం చేయడం జరిగిందని,ఈ పరికరాన్ని ఎ.ఐ.కు అనుసంధానం చేయడం జరిగిందని,పరీక్ష రిపోర్టును రోగికి, మీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులకు,వైద్య నిపుణులకు పంపించడం జరుగుతుందని తెలిపారు. 60 సంవత్సరాల పైబడిన వారికి,రోగ నిరోధక శక్తి తక్కువగా ఉన్న వారికి,బరువు తక్కువగా ఉన్న వారికి, క్షయ వ్యాధిగ్రస్తుల కుటుంబ సభ్యులకు, హెచ్.ఐ.వి. ఎయిడ్స్ రోగులకు పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ప్రజలకు వ్యయ ప్రయాసను తగ్గించడంతో పాటు రోగులకు వైద్య సేవలు చేరువలో అందించడం జరుగుతుందని తెలిపారు.ఈ మిషన్ తో పాటు ఒక సాంకేతిక నిపుణుడు,ఒక సూపర్వైజర్ అందుబాటులో ఉంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు, సమన్వయకర్త సురేందర్,డి.పి.ఓ.ప్రశాంతి పాల్గొన్నారు.

సూర్య



# రామాయంపేటలో రెండో విడత పంచాయతీ ఎన్నికలకు సర్వం సిద్ధం







**రామాయంపేట,డిసెంబర్13 (సూర్యరేఖ)** రామాయంపేట మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో శనివారం రెండో విడత గ్రామపంచాయతీ మరియు వార్డు మెంబర్ల ఎన్నికల పోలింగ్ సామగ్రిని పోలింగ్ సిబ్బందికి అందజేశారు.ఆదివారం మండల వ్యాప్తంగా ఉన్న గ్రామపంచాయతీల్లో ఎన్నికలు నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని మెదక్ ఆర్డీఓ రమాదేవి తెలిపారు.మండలంలో మొత్తం16 గ్రామపంచాయతీలు ఉండగా అందులో 19,703 మంది ఓటర్లు ఉన్నారని,అందులో 138 వార్డులకు ఎన్నికలు జరగనున్నాయని పేర్కొన్నారు.ఐదుగురు జోనల్ అధికారులను నియమించి,మండలాన్ని ఐదు జోన్లుగా విభజించామని తెలిపారు.అదే విధంగా 17 మంది రూట్ ఆఫీసర్లు,స్టేజీ టూ ఆఫీసర్లను పోలింగ్ బ్యాలెట్ బాక్సులతో పోలింగ్ కేంద్రాలకు తీసుకెళ్లేందుకు నియమించామని పేర్కొన్నారు. గ్రామాలకు పోలింగ్ సామగ్రి, సిబ్బందిని చేర్చేందుకు ప్రత్యేక బస్సులు కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఓటర్లు ఎన్నికల నియమవళిని ప్రతి ఒక్కరు ఖచ్చితంగా పాటించాలని పేర్కొన్నారు. పోలింగ్ కేంద్రాలకు మొబైల్ ఫోన్లు అసలు తీసుకురాకూడదని తెలిపారు.ఎన్నికలు ఉదయం7నుంచి మధ్యాహ్నం 1గంటల వరకు జరుగనున్నాయని పేర్కొన్నారు. ప్రజలు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా సద్వినియోగం చేసుకుని 100 శాతం పోలింగ్ జరిగేలా కృషి చేయాలని ప్రశాంతంగా ఎన్నికలు జరిగేందుకు అధికారులకు ప్రజలు అన్ని విధాలుగా సహకరించాలని కోరారు.

# బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థులకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించండి

బీఆర్ఎస్ తోనే గ్రామాల్లో అభివృద్ధి సాధ్యం..

ఎన్నికల హామీలను విస్మరించిన కాంగ్రెస్..

గ్రామాల ప్రగతి బీఆర్ఎస్ తోనే సాధ్యం..

బారాసా జిల్లా అధ్యక్షుడు బాల్క సుమన్







**మందమర్రి,డిసెంబర్13(సూర్యరేఖ)**బీఆర్ఎస్ తోనే పల్లెల ప్రగతి సాధ్యమని,రాష్ట్రంలో మళ్ళీ వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థులకు తమ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు,మాజీ ఎమ్మెల్యే,మాజీ విప్ బాల్క సుమన్ అన్నారు.మందమర్రి మండల పరిధిలోని సారంగపల్లి,పొన్నారం గ్రామాలలో శనివారం నిర్వహించిన గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలతో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి ఏ ఒక్క హామీ నెరవేర్చలేదని ఆరోపించారు. మార్పు మార్పని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాలలో ఒక్క అభివృద్ధి పని చేయలేదని అన్నారు.ఆనాటి రోజులు తీసుకువస్తామని యూరియా కొరత సృష్టించి రైతులకు నరకం చూపించారని,యూరియా కోసం రైతులు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వచ్చిందని పేర్కొన్నారు.పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో ఏనాడైనా యూరియా కొరత ఏర్పడిందా అని ఆయన ప్రశ్నించారు.చెన్నూర్ ఎమ్మెల్యే,మంత్రి వివేక్ ఎన్నికల సమయంలో 45 వేల ఉద్యోగాలు ఇస్తానని,సొంత పరిశ్రమలు పెడతానని చెప్పి బీఆర్ఎస్ హయాంలో మండలంలో 500 కోట్ల వ్యయంతో పనులు ప్రారంభించిన పామాయిల్ పరిశ్రమ తరలిపోతుంటే అడ్డుకోలేక పోయారని ఆయన ఆరోపించారు. మండలానికి చెందిన నిరుద్యోగ యువతకు సుమారు 600 మందికి ఉపాధి కల్పించాలని పామాయిల్ పరిశ్రమను తీసుకు రావడం జరిగిందని ఆయన చెప్పారు.అలాగే చెన్నూర్ ఎత్తిపోత పథకం ద్వారా మండలంలోని గ్రామాలకు సాగునీటి సౌకర్యం కల్పించాలని బావించామని దురదృష్ట వశాత్తు ఓడిపోవడం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రక్కన పెట్టడంతో పథకం నిలిచి పోయిందని ఆయన తెలిపారు.రెండేండ్లు పూర్తయినా పల్లెల్లో తట్టెడు మట్టి తీయలేదని,సమస్యలను పట్టించుకోవడం లేదని,ప్రజలు సమస్యలు చెప్పుకుందామన్నా కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు కనిపించడం లేదని ఆయన అన్నారు.బీఆర్ఎస్ హయాంలో జరిగిన అభివృద్ధి మినహా రెండేండ్ల కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందేమి లేదని ఆయన విమర్శించారు. విద్యార్థులకు స్కూటీలు, మహిళలకు2500 రూపాయల పెన్షన్ రైతుబంధు, రైతు భీమా,కేసీఆర్ కిట్ తదితరాల సంక్షేమ పథకాల అమలులో కాంగ్రెస్ విఫలం అయ్యిందని ఆయన ఆరోపించారు.పల్లె ప్రజలలో బీఆర్ఎస్ పై ఉన్న అభిమానం ఇంకా చెక్కు చెదరలేదని,కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు నమ్మకం కోల్పోయారని పంచాయతీ ఎన్నికల ద్వారా స్పష్టమవుతున్నదని ఆయన అన్నారు.సర్పంచ్ తో పాటు ఎంపీటీసీ, జెడ్పీటీసీ,అసెంబ్లీ అన్ని ఎన్నికలలో బీఆర్ఎస్ కు మద్దతుగా నిలవాలని ఆయన ప్రజలు కోరారు. పల్లెలు పచ్చగా ఉండాలంటే బిఆర్ఎస్ ప్రభుత్వం రావాలని, రాష్ట్రవ్యాప్తంగా ప్రజలందరూ కేసీఆర్ మరల అధికారంలోకి రావాలని కోరుకుంటున్నారని అన్నారు.తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమం నుంచి అన్ని వర్గాల ప్రజలు బీఆర్ఎస్కు అండగా నిలుస్తూ వస్తున్నారని,ఈ నెల 17న జరుగనున్న పంచాయతీ ఎన్నికలలో సారంగపల్లి,పొన్నారం,వెంకటాపూర్, ఆదిల్ పేటతో సహా అన్ని గ్రామ పంచాయతీలలో బారసా బలపరుస్తున్న అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్,టీబీజీకేఎస్ సీనియర్ నాయకులు డాక్టర్ రాజారమేశ్,మేడిపల్లి సంపత్, బోరిగం వెంకటేశ్,మాజీ జెడ్పీటీసీ వేల్పుల రవి,మాజీ సర్పంచు శ్రీనివాస్,మాజీ కోఆప్షన్ సభ్యుడు ఎండి, నజీరొద్దీన్,బీఆర్ఎస్ బలపరుస్తున్న సారంగపల్లి సర్పంచ్ అభ్యర్థి ఆసంపల్లి సంధ్యారాణి,పొన్నారం సర్పంచ్ అభ్యర్థి పెంచాల మధు,ఆదిల్ పేట సర్పంచ్ అభ్యర్థి గుర్రం శ్రీనివాస్ గౌడ్,వెంకటాపూర్ సర్పంచ్ అభ్యర్థి సెగ్యం వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

## మంజీరా విద్యాలయంలో ప్రశాంతంగా జరిగిన నవోదయ పరీక్ష..



**రామయంపేట,డిసెంబర్13(సూర్యరేఖ)** రామాయంపేట పట్టణంలోని స్థానిక మంజీర విద్యాలయంలో శనివారం నిర్వహించిన నవోదయ ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా జరిగిందని మండల ఎంఈఓ శ్రీనివాస్ తెలిపారు.మంజీరా విద్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రవేశ పరీక్షకు వివిధ మండలాల నుండి మొత్తం 207 మంది విద్యార్థులకు గాను 175 మంది విద్యార్థులు పరీక్షకు హాజరైనట్లు పేర్కొన్నారు.ఈ పరీక్ష ఉదయం 11:00 గంటల నుండి మధ్యాహ్నం 1:30 గంటల వరకు పరీక్ష నిర్వహించడం జరిగిందని అయన తెలియపరచారు.

## ఎన్నికల సామాగ్రి పంపిణీ ప్రణాళికబద్ధంగా పూర్తి చేయాలి..

**జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల,డిసెంబర్ 12(సూర్యరేఖ)** 2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో ఈనెల14వ తారీఖున జరగనున్న 2వ విడత పోలింగ్ నిర్వహణ కొరకు ఎన్నికల సామాగ్రిని కేటాయించిన ప్రకారం ప్రణాళికాబద్ధంగా పంపిణీ పూర్తి చేయాలని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు.శుక్రవారం జిల్లాలోని వేమనపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన 2వ విడత ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాన్ని మండల పరిషత్ అభివృద్ధి అధికారి కుమారస్వామితో కలిసి సందర్శించారు.ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ మాట్లాడుతూ...జిల్లాలో పంచాయతీ ఎన్నికలు పకడ్బందీగా జరిగేందుకు పూర్తి స్థాయిలో చర్యలు తీసుకోవడం జరుగుతుందని,ఓటింగ్, కౌంటింగ్ కొరకు అవసరమైన సామాగ్రి పంపిణీ చేయడంతో పాటు ఎన్నికల అధికారులు,సిబ్బందిని నియమించడం జరిగిందని తెలిపారు.ఈ నెల 13వ తేదీన అధికారులు నిర్దేశిత సమయానికి తమకు కేటాయించిన ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాలలో రిపోర్టు చేయాలని,ఆయా పోలింగ్ కేంద్రాల వారిగా కేటాయించిన ఎన్నికల సామాగ్రి పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు.2వ విడతలో భాగంగా ఈ నెల 14వ తేదీన జిల్లాలోని బెల్లంపల్లి,భీమిని, కన్నేపల్లి,నెన్నెల కాసిపేట తాండూర్ వేమనపల్లి మండలాలలో గ్రామపంచాయతీ సర్పంచ్,వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పోలింగ్, సిబ్బంది,సూక్ష్మ పరిశీలకులు,ఫ్లయింగ్ స్క్వాడ్,మండల పరిషత్ అభివృద్ధి అధికారులు,పంచాయతీ కార్యదర్శుల సమన్వయంతో ఎన్నికలు సమర్ధవంతంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.వెబ్ కాస్టింగ్ ద్వారా పోలింగ్ కేంద్రాలను పర్యవేక్షించడం జరుగుతుందని, ఈ నెల 14వ తేదీన ఉదయం7 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్ జరుగుతుందని, మధ్యాహ్నం 2 గంటల నుండి కౌంటింగ్ జరుగుతుందని తెలిపారు.అర్హత గల ప్రతి ఒక్కరూ నిర్భయంగా,నిష్పక్షపాతంగా తమ ఓటు హక్కు వినియోగించాలని అధికారులు,మీడియా ప్రతినిధులు అర్హత గల ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. జిల్లాలో ఎలాంటి అవకతవకలకు అవకాశం లేకుండా పారదర్శకమైన ఎన్నికలు జరిగేలా అధికారులు తమకు కేటాయించిన విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజారోగ్య పరిరక్షణ ప్రభుత్వాల ప్రాధమిక బాధ్యత..

**టీబివీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మోతె రాజలింగు**




**మందమర్రి,డిసెంబర్13(సూర్యరేఖ)** ప్రజారోగ్య పరిరక్షణ ప్రాధమిక బాధ్యత ప్రభుత్వాలదేనని తెలంగాణ బలహీన వర్గాల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాజలింగు మోతె అన్నారు.పట్టణంలో శనివారం ఏర్పాటు విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...ప్రజారోగ్య నిర్లక్ష్యం వల్ల వ్యాధి నివారణ,ఆసుపత్రి సదుపాయాల్లో లోపాలు తలెత్తుతున్నాయని,ఇది రాష్ట్ర బాధ్యతగా ఉండాలని అన్నారు.ప్రస్తుత పరిస్థితుల్లో వైద్యం క్రమంగా వాణిజ్య రూపం దాల్చుతోందనీ,ప్రైవేటు ఆసుపత్రుల ఖర్చులు సామాన్య ప్రజలకు అందని స్థాయికి చేరాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.అనారోగ్యం వస్తే అప్పుల పాలవడం,ఆస్తులు అమ్ముకోవడం వంటి దుర్భర పరిస్థితులు ఎదురవుతు న్నాయన్నారు.ఈ పరిస్థితికి పరిష్కారం బలమైన ప్రభుత్వ ఆరోగ్య వ్యవస్థ మాత్రమేనని,అందరికీ ఉచితంగా తక్కువ ఖర్చుతో నాణ్యమైన వైద్యం అందించడం ప్రభుత్వాల కర్తవ్యం అని స్పష్టం చేశారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు,ప్రభుత్వ ఆసుపత్రులు ప్రజారోగ్య వ్యవస్థకు వెన్నెముకలని,చాలాచోట్ల వైద్యులు,సిబ్బంది కొరత, ఔషధాల లేమి,మౌలిక సదుపాయాల లోపం కనిపిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ లోపాలను వెంటనే సరిదిద్దాలన్నారు.ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.కార్మిక వర్గం ఆరోగ్యం మరింత కీలకమని,అసంఘటిత రంగ కార్మికులు ప్రమాదకరమైన పనుల్లో పాల్గొంటున్నా సరైన వైద్య భద్రత వారికి లేదన్నారు.ఉద్యోగ ప్రదేశాల్లో భద్రతా ప్రమాణాలు,ఆరోగ్య బీమా, నిరంతర వైద్య పరీక్షలు అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వాలదేనని అన్నారు.కార్మికుడి ఆరోగ్యం కాపాడితేనే ఉత్పత్తి పెరుగుతుందనీ,ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందన్నారు.సమావేశంలో తెలంగాణ బలహీన వర్గాల సంక్షేమ సంఘం రాష్ట్ర విద్యార్థి నాయకుడు లింగంపెల్లి అభిలాష్ పాల్గొన్నారు.

# హను-మాన్ తర్వాత ప్రశాంత్ వర్మ ప్రాజెక్టులకు బ్రేకులు

## సినిమాలపై ఉత్కంఠ



ఒక్క సినిమాతో దర్శకుడు ప్రశాంత్ వర్మ రేంజ్ పూర్తిగా మారిపోయింది. 'హను-మాన్' ఘన విజయం తర్వాత ప్రశాంత్ వర్మ కోసం నిర్మాతలు క్యూ కడుతున్నారు. హను మాన్ సక్సెస్‌తో ఇప్పటికి రెండు మూడు సినిమాలు సెట్స్‌పైకి వెళ్లాల్సి ఉండగా, ఆయన మాత్రం అనౌన్స్‌మెంట్స్ వరకే పరిమితమవుతున్నట్టు కనిపిస్తోంది. ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్ (%ూజఖ%) నుంచి 'మహాకాళి', 'జై హనుమాన్', 'అధీర' వంటి భారీ ప్రాజెక్టులను అధికారికంగా ప్రకటించారు.ఇవే కాకుండా నందమూరి బాలక ృష? కుమారుడు నందమూరి మోక్షజ్ఞతో ఒక సినిమా అనౌన్స్‌మెంట్ కూడా జరిగింది. అలాగే బాలీవుడ్ స్టార్ రణ్‌వీర్ సింగ్‌తో ఓ పాన్ ఇండియా మూవీ ప్రకటించి ఆ తర్వాత అప్‌డేట్ లేకుండానే ఆగిపోయింది. మధ్యలో ప్రభాస్‌తో 'బ్రహ్మరాక్షస్' తెరకెక్కించబోతున్నారన్న ప్రచారం కూడా గట్టిగానే సాగింది. అయితే నిర్మాతతో విభేదాల కారణంగా ప్రశాంత్ వర్మ వివాదంలో చిక్కుకోవడంతో ఆ ప్రాజెక్ట్ నుంచి ప్రభాస్ తప్పుకున్నారని టాక్ వినిపించింది.ఇప్పటికీ 'బ్రహ్మరాక్షస్' సినిమాను పూర్తి చేయాలనే పట్టుదలతో ఉన్న ప్రశాంత్ వర్మ, ఈ కథను ఎన్టీఆర్‌కు వినిపించాడన్న ప్రచారం జరుగుతోంది. అయితే ఎన్టీఆర్ ప్రస్తుతం ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో 'డ్రాగన్'ను రెండు భాగాలుగా తెరకెక్కిస్తున్నారు. ఆ తర్వాత 'దేవర పార్ట్ 2'ను పూర్తి చేయాల్సి ఉంది. 'దేవర 2' ఆగిపోయిందనే వార్తలు వచ్చినా, ఈ సినిమాను పూర్తి చేయాలనే నిర?యంలో తారక్ ఉన్నారని సమాచారం. అంతేకాదు, తమిళ దర్శకుడు నెల్సన్ దిలీప్ కుమార్‌తో కూడా ఎన్టీఆర్ ఓ సినిమా చేయబోతున్నట్టు టాక్ ఉంది. వీటికన్నా ముందుగా త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో 'మురుగ' అనే ప్రాజెక్ట్ కూడా లైన్‌లో ఉంది. ఈ బిజీ షెడ్యూల్ ద ృష్ట్యా ప్రశాంత్ వర్మతో సినిమా చేయాలంటే ఎన్టీఆర్ కనీసం మూడు నుంచి నాలుగు సంవత్సరాలు ఎదురుచూడాల్సిన పరిస్థితి ఉందని సినీ వర్గాలు చెబుతున్నాయి. ప్రస్తుతం ప్రశాంత్ వర్మ కన్నడ స్టార్ రిషబ్ శెట్టితో 'జై హనుమాన్' సినిమాను సెట్స్‌పైకి తీసుకెళ్లారు. అయితే ఈ మూవీ షూటింగ్ అనుకున్న దానికంటే నెమ్మదిగా సాగుతోందని సమాచారం. అలాగే ముందే ప్రకటించిన 'మహాకాళి', 'అధీర' సినిమాల విషయంలోనూ వివాదాలు కొనసాగుతున్నాయట. దీంతో ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో వచ్చే తదుపరి సినిమా ఎప్పుడు థియేటర్లలోకి వస్తుందన్నదానిపై అభిమానుల్లో ఉత్కంఠ కొనసాగుతోంది



# 'అఖండ 2' సునామీ.. తొలిరోజు కలెక్షన్స్ ఎంతంటే!

నటసింహం నందమూరి బాలక ృష? మాస్ డైరెక్టర్ బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో వచ్చిన తాజా చిత్రం 'అఖండ 2' బాక్సాఫీస్ వద్ద కొత్త చరిత్ర స ృష్టించింది. వీరి కలయికలో 2021లో విడుదలై సంచలనం స ృష్టించిన 'అఖండ'కు సీక్వెల్‌గా వచ్చిన ఈ ఫ్యాంటసీ యాక్షన్ థ్రిల్లర్, డిసెంబర్ 12న ప్రపంచవ్యాప్తంగా విడుదలైంది. భారీ అంచనాల మధ్య రిలీజైన ఈ చిత్రం తొలిరోజే కలెక్షన్ల రికార్డులను తిరగరాసింది. నిర్మాణ సంస్థ అధికారికంగా వెల్లడించిన వివరాల ప్రకారం, 'అఖండ 2' ప్రీమియర్స్‌తో కలిపి తొలిరోజు ఏకంగా రూ. 59.5 కోట్లు వసూలు చేసినట్లు తెలిపింది. ఇది బాలక ృష? కెరీర్‌లోనే ఒక సినిమా మొదటిరోజు ఈ స్థాయిలో వసూలు చేసిన మొదటి చిత్రం కావడం విశేషం. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. ఈ చిత్రంలో దర్శకుడు బోయపాటి శ్రీను దేశభక్తి, ధర్మం అనే అంశాలను యాక్షన్, ఫ్యాంటసీ మేళవింపుతో చూపించారు. భారతదేశాన్ని నిర్వీర్యం చేయాలంటే ముందుగా ఇక్కడి ప్రజలకు దేవుడిపై, ధర్మంపై ఉన్న నమ్మకాన్ని చంపేయాలని శత్రుదేశం చైనా క్రూరమైన ఆలోచన చేస్తుంది. అందుకోసం ఒక భయంకరమైన వైరస్‌ను స ృష్టించి, స్వార్థపరుడైన ఒక ఇండియన్ రాజకీయ నాయకుడి (పొలిటీషియన్) సహాయంతో దానిని మహాకుంభమేళా సందర్భంగా గంగానదిలో కలుపుతుంది. దాంతో ఆ వైరస్ దేశమంతా వ్యాపించి, ప్రజలు పిట్టల్లా రాలిపోతుంటారు. ఇదే అదనుగా, సదరు పొలిటీషియన్ చేత 'దేవుడు లేడు, నిజంగా దైవం ఉంటే ఇలాంటి ఉపద్రవం జరిగేదా?' అంటూ చైనా విస్త ృత ప్రచారం చేయిస్తుంది. దీనివల్ల ప్రజలకు దైవంపై నమ్మకం సన్నగిల్లి, ధర్మాన్ని విడిచిపెడతారు. అప్పుడే దేశాన్ని తేలిగ్గా నాశనం చేయవచ్చనేది వారి ప్రధాన వ్యూహం. మరోవైపు, ఈ వైరస్‌కు విరుగుడుగా వ్యాక్సిన్‌ని కనుక్కొంటుంది సైంటిస్ట్ జనని (హర్షాలీ మల్హోత్రా). అయితే, ఆ వ్యాక్సిన్ దేశానికి చేరకుండా చైనా విపరీతమైన విధ్వంసాన్ని స ృష్టిస్తుంది. ఈ క్రమంలో జనని ప్రమాదంలో పడుతుంది, వ్యాక్సిన్ శత్రువుల చేతికి చిక్కుతుంది. హిమాలయాల్లో ప్రాణభయంతో పరుగులు తీస్తున్న జనని ఆర్తనాదం, తపోనిష్టలో ఉన్న అఖండ (బాలక ృష?) చెవిన పడుతుంది. ఆవిధంగా, ధర్మ రక్షణ కోసం మరియు దేశ ప్రజల నమ్మకాన్ని కాపాడటం కోసం అఖండ రంగంలోకి దిగుతాడు. ఆ తర్వాత అఖండ ఆ దుష్టశక్తులపై ఎలా పోరాడాడు? ఆ ఉపద్రవాన్ని ఎలా ఆపాడు? అనేది సినిమాలోని మిగతా కథ. బాలక ృష? పవర్ ఫుల్ పరార్మెన్స్, బోయపాటి శ్రీను టేకింగ్‌తో ఈ సినిమా అభిమానులను ఆకట్టుకుంటోంది.



# మనకు చెప్పేది ఒకటి.. అక్కడ ఉండేది ఒకటి



పాప్ సింగర్ స్మిత ఇప్పటి ప్రేక్షకులకు పెద్దగా తెలియకపోవచ్చు గానీ 2000ల్లో మాత్రం 'మసక మసక చీకటిలో..' అనే ఆల్బమ్ సాంగ్‌తో సెన్సేషన్ స ృష్టించింది. ఆ తర్వాత పలు ఆల్బమ్ గీతాలు చేసింది. కాకపోతే రీసెంట్ టైంలో మాత్రం పెద్దగా బయట కనిపించట్లేదు. తాజాగా 'మసక మసక' అని సాగే కొత్త పాటతో ప్రేక్షకుల్ని పలకరించేందుకు సిద్ధమైపోయింది. హైదరాబాద్‌లో ఈ సాంగ్ లాంచ్.. శనివారం సాయంత్రం జరిగింది. ఈ కార్యక్రమంలో మాట్లాడిన స్మిత.. నటిగా ఎందుకు సినిమాలు చేయడం మానేశానో మరోసారి చెప్పుకొచ్చింది. ఓ ప్రశ్నకు బదులిస్తూ.. 'గాయనిగా నా కెరీర్ పీక్‌లో ఉన్నప్పుడు వెంకటేశ్ 'మల్లీశ్వరి'లో ఓ పాత్రలో నటించాను. అది మిస్ ఫైర్ అయింది. మనకు చెప్పేది ఒకటి అక్కడ ఉండేది ఒకటి. ఎందుకులే అని అప్పటినుంచి సినిమాలు చేయడం మానేశాను' అని స్మిత చెప్పుకొచ్చింది. స్మిత సింగర్‌గా పేరు తెచ్చుకున్నప్పటికీ నటి, యాంకర్, బిజినెస్‌ఉమన్ గానూ పేరు తెచ్చుకుంది. ఈమెకు ఓ కూతురు కూడా ఉంది. ప్రస్తుతానికైతే మళ్లీ సింగర్‌గా రీఎంట్రీ ఇచ్చే బిజిలో ఉంది. ఈ సాంగ్ ఏ మేరకు జనాల్లోకి వెళ్తుందో చూడాలి?

# గన్‌మెన్స్ మధ్య సూపర్ స్టైలిష్‌గా వెంకటేశ్..

## స్టన్నింగ్‌గా మన శంకర వరప్రసాద్ గారు లుక్

టాలీవుడ్ స్టార్ యాక్టర్ చిరంజీవి టైటిల్ రోల్‌లో నటిస్తున్న చిత్రం మన శంకర వర ప్రసాద్ గారు  అనిల్ రావిపూడి డైరెక్ట్ చేస్తున్నాడు. 'పండగకు వస్తున్నారు' అనే ట్యాగ్‌లైన్‌తో వస్తోన్న ఈ మూవీలో లేడీ సూపర్ స్టార్ నయనతార ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. వెంకటేశ్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. చిరంజీవి, వెంకీ కాంబోలో ఫుల్ ఎంటర్‌టైన్‌మెంట్ ఉండబోతుందని ఇప్పటికే వార్తలు వచ్చాయి. ఈ ఇద్దరి కాంబోలో వచ్చే సాంగ్ కూడా సినిమాకే హైలెట్‌గా నిలుస్తుందట. కాగా వెంకీ మామ రోల్ ఎలా ఉండబోతుందో హింట్ ఇచ్చేశాడు అనిల్ రావిపూడి. వెంకీకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ మేకర్స్ స్పెషల్ పోస్టర్ విడుదల చేశారు. స్టైలిష్ అవుట్ ఫిట్ హెలికాప్టర్‌లో నుంచి ల్యాండింగ్ అయిన వెంకీ గన్‌మెన్స్ పహారాలో రావడం చూడొచ్చు. మేకర్స్ రిలీజ్ డేట్‌పై మరికొన్ని గంటల్లోనే క్లారిటీ ఇవ్వనున్నారట. మొత్తానికి వెంకీ మామ నుంచి అభిమానులు, మూవీ లవర్స్ కోరుకునే ఫన్ ఉండబోతుందని తాజా లుక్ హింట్ ఇచ్చేస్తుంది. కామిక్ టైమింగ్‌లో సెపరేట్ ఫ్యాన్ బేస్ ఉన్న వెంకీ కోసం అనిల్ రావిపూడి ఎలాంటి సీన్లు రెడీ చేశాడనేది సర్వత్రా ఆసక్తి నెలకొంది. వీటీవీ గణేశ్, కేథరిన్ థ్రెసా, హర్షవర్ధన్, రేవంత్ భీమల (సంక్రాంతికి వస్తున్నాం ఫేం బుల్లిరాజు) కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని షైన్ స్క్రీన్స్ పతాకంపై సాహు గారపాటి, సుస్మిత కొణిదెల-విష? ప్రసాద్ హోం బ్యానర్ గోల్డ్ బాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు. భీమ్స్ సిసిరోలియో మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఈ మూవీని 2026 సంక్రాంతి కానుకగా విడుదల చేయనుండగా.. విడుదల తేదీపై క్లారిటీ రావాల్సి ఉంది.

Ediited Printed & Published Mekkonda Premraj  on behalf MPR publications and Printed  RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,